www.samajikatelanganadaily.in

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ తెలుగు దినపత్రిక

Circulated to Hyderabad, Ranga Reddy, Karimnagar, Nalgonda, Adilabad, < Mahbub Nagar, Khammam, Medak, Nizamabad

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 298 | శనివారం 14-06-2025 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



## పెబ్బేరు మండలంలో ఒకేరోజు 13 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు,

### ప్రారంభోత్సవాలు నిర్వహించిన ఎమ్మెల్యే తూడి

**వనపర్తి/హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 13**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలలో దాదాపు 13కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు శ్రీరంగాపురం మండలంలోని శేరుపల్లి గ్రామంలో రూ. 21.75 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనంను ప్రారంభించారు పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో బండలాగుడు పోటీలను ప్రారంభించి, రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసారు అనంతరం గ్రామంలోని ప్రాథమికోన్న పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని సరస్వతి మాతకు పూజలు నిర్వహించి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు అయ్యవారిపల్లి గ్రామంలో -మిగతా 2 లో



## ఈ ఏడాది కొత్తగా 571

# పాఠశాలలు ప్రారంభం

### విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పించేలా బోధన



- హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో పాఠశాలలు ఏర్పాటు
- పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం
- అందుకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్

**హైదరాబాద్,/సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 13**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు -మిగతా 2 లో



## సీటు విరిగి ఎగిరిపడడంతో

# బతికిపోయా

- అంతా క్షణాల్లో జరిగిపోయింది
- ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది
- మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
- ఆస్పత్రిలో రమేశ్‌ను పరమార్శించిన ప్రధాని మోడీ

**అహ్మదాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 13**

అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో -మిగతా 2 లో

## నంది వనపర్తిలో కాళీ

# భూమి కనిపిస్తే కబ్జానే

### లబో దిబో మంటున్న బాధితుడు శేఖర్ నాయక్





**యాచారం /రంగారెడ్డి జిల్లా /సామాజిక తెలంగాణ న్యూస్ /జూన్ 13**

పైసా పైసా కూడా పెట్టి నంది వనపర్తి లో రెండు ఎకరాల సాగు భూమి కొంటె లోకల్ వాళ్ల మని బెదిరించి తన భూమిని కబ్జా చేశారని బాధిత రైతు రతలావత్ శేఖర్ నాయక్ కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన శుక్రవారం యాచారంలో విలేకరులతో తన గోడు వెళ్ళబోసుకుంటూ నంది వనపర్తి లో ఆరు నెలల క్రితం పోరెడ్డి జంగారెడ్డి దగ్గర సర్వేనెంబర్ 941లో రెండు ఎకరాలు వ్యవసాయ భూమిని కొని చుట్టు కంచే వేసుకొన గ పక్క గ్రామస్తులైన ఏను కింది తండా గ్రామస్తుడైన తీక్యా నాయక్ అతని కుమారులు విజయ్ గోపాల్ (ప్రభుత్వ ఉద్యోగులు కరెంటు లైన్ మెన్ పోలీస్) తన భూమిని కబ్జా చేశారని శేఖర్ నాయక్ వాపోయారు. దోమ వెంకటరెడ్డి వారసత్వ భూమి అయినా రెండు ఎకరాల భూమిని పో రెడ్డి జంగారెడ్డి రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 12 04/203 డేటెడ్ 12 జూలై 20 23 కొనగా అట్టి భూమిని తాను ఆరు నెలల క్రితం అనగా 24 డిసెంబర్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ డేట్ 20. 12.2024 కొనగా ఇట్టి భూమిని టీక్య యా నాయక్ ఇట్టి భూమిని కబ్జా చేసి నన్ను రోడ్డు మీద పడేసాడని శేఖర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై యాచారం తాసిల్దార్ ని కలిసి తన గోడు వెళ్ళబోసుకోగా సర్వేనెంబర్ 941లో ఉన్న మొత్తం భూమిని సర్వే చేయించి తన రెండు ఎకరాల భూమికి హద్దులు పెట్టించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే స్పందించిన తహసిల్దార్ ఇట్టి భూమిని సర్వే చేయాలని సర్వేర్ ని ఆదేశించారు. తక్షణమే స్పందించిన తాసిల్దారు తనకు న్యాయం చేస్తాన ని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.



## తెలంగాణలో మరో ఐదు

# రోజులు భారీ వర్షాలు..!

ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు

**హైదరాబాద్**

రాష్ట్రంలో నైరుతి రుతు పవనాలు మళ్లీ చురుకుగా మారాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్న సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఈ నెల 14న నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో అక్కడకక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 15న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో, 16, 17 తేదీల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో, 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. -మిగతా 2 లో

# పనిచేస్తేనే పదవులు

### డీసీసీ అధ్యక్షులు, సంస్థాగత నిర్మాణం పరిశీలకుల సమావేశంలో మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం



**హైదరాబాద్**

మేడం మీనాక్షి నటరాజన్. రాష్ట్రానికి కాంగ్రెస్ వ్యవహారాలు చూసేందుకు వచ్చిన ఏఐసీసీ ఇన్‌చార్జి. గతంలో వచ్చిన ఇన్‌చార్జీలకు భిన్నంగా ఆమె ప్రతిసారి తనదైన ముద్రను చూపిస్తూనే ఉన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై -మిగతా 2 లో

## అహ్మదాబాద్ ప్రమాదంలో

# బ్లాక్‌బాక్స్ లభ్యం

### దర్యాప్తులో కీలకం కానున్న డేటా




**అహ్మదాబాద్**

అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి సంబంధించి అత్యంత కీలకమైన బ్లాక్ బాక్స్ లభ్యమైంది. భవన శిథిలాల నుంచి దీన్ని స్వాధీనం చేసుకున్నట్లు- -మిగతా 2 లో

## తెలంగాణలో మరో ఐదు రోజులు భారీ వర్షాలు..!

(మొదటి పేజీ తరువాయి)

15న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో, 16, 17 తేదీల్లో ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో, 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

## పనిచేస్తేనే పదవులు

(మొదటి పేజీ తరువాయి)

మొదట్నుంచీ దృష్టి సారించారు. పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ ముందుకెళ్తున్నారు. పని చేయకుండా పదవుల కోసం ఆరాటపడే వారికి చెక్ పెడుతూ, పని చేసే నాయకులకు, కార్యకర్తలకు గుర్తింపు ఇచ్చే దిశగా మీనాక్షి నటరాజన్ ముందుకెళ్తున్నట్టు పార్టీ శ్రేణులకు ప్రతి సందర్భంలో సంకేతాలను పంపిస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పని చేసే దిశగా పురిగొల్పుతున్నారు. అదే సమయంలో కేవలం పదవులను పట్టుకుని వేలాడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇంట్లో కూర్చుని పదవుల కోసమే తామున్నామన్నట్టు వ్యవహరించే వారి ఆశలు నెరవేరవని హెచ్చరిస్తూనే ఉన్నారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్ నుంచి డీసీసీ అధ్యక్షులతో, రాష్ట్ర సంస్థాగత నిర్మాణ పరిశీలకులతో నిర్వహించిన జూమ్ సమావేశంలోనూ మీనాక్షి నటరాజన్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. అదే సమయంలో పని చేసే వారికి పదవులు వరిస్తాయనీ, అందులోనూ సామాజిక న్యాయం అమలవుతుందని స్పష్టం చేశారు. పని చేయకుండా పదవులు కోరుకునే వారికి ఆశాభంగం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో మండల, జిల్లా కమిటీల నియామకంపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్‌లో పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని భరోసానిచ్చారు. సామాజిక న్యాయాన్ని కాపాడుతూ పార్టీలో, ప్రభుత్వంలో పదవుల పంపిణీ చేస్తున్నదని తేల్చిచెప్పారు. పదవులను పంపిణీ చేసిన విధానాన్ని వివరించారు.

## అహ్మదాబాద్ ప్రమాదంలో బ్లాక్‌బాక్స్ లభ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో వెల్లడించింది. ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు– తెలిపింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటివరకు తెలియలేదు. విమానంలో కీలకంగా ఉండే బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని విశ్లేషిస్తే ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునే వీలు కలుగుతుంది. ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బాక్స్‌లు ఉంటాయి. అందులో ఒకటి ఫ్లైట్ డేటాను రికార్డ్ చేయగా.. మరొకటి కాక్‌పిట్ వాయిస్ రికార్డుకు ఉపయోగపడుతుంది. విమానాలకు ఏదైనా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ 'మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ ఓ సందేశాన్ని పంపుతారు. వీటితోపాటు పైలట్–కోపైలట్‌ల సంభాషణలన్నీ డీఎఫ్‌డీఆర్‌లో రికార్డవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే బ్లాక్‌బాక్స్‌గా వ్యవహరిస్తారని ఏఏఐబీ తెలిపి

## విజయ్ రూపానీ ఫ్యామిలీని పరామర్శించిన ప్రధాని మోదీ



అహ్మదాబాద్

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ( ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. భర్త మరణ వార్త తెలుసుకున్న లండన్‌లో ఉన్న విజయ్ రూపానీ భార్య అంజలి రూపానీ ఉదయం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లిన ప్రధాని మోదీ.. రూపానీ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.లండన్‌లో ఉన్న కూతుర్ని కలిసేందుకు గుజరాత్ మాజీ సీఎం డ్రీమ్‌లైనర్ విమానం ఎక్కారు. గతవారమే ఆయన భార్య అంజలి రూపానీ లండన్ బయల్దేరి వెళ్లారు. అయితే కొన్ని పనుల కారణంగా విజయ్ రూపానీ ఇండియాలోనే ఉండాల్సి వచ్చింది. పనులు ముగించుకొని విజయ్ రూపానీ కూడా గురువారం లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా ఫ్లైట్ ఎక్కారు. విమానం టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే అది కూలిపోయింది. ఈ ఘటనలో విజయ్ రూపానీ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ప్రకటించారు. ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ఉండగా, దాంట్లో 241 మంది మరణించారు. 2016 ఆగస్టు నుంచి 2021 సెప్టెంబర్ వరకు గుజరాత్ సీఎంగా రూపానీ బాధ్యతలు నిర్వర్తించారు.

# ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు– నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ– ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు– కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు– బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు– నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

## పెబ్బేరు మండలంలో ఒకేరోజు 13 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు,

(మొదటి పేజి తరువాయి)

బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించారు, విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలను అందజేశారు. అనంతరం 21.75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుల ఇళ్లకు భూమి పూజ చేశారు ఈర్లదిన్నె గ్రామంలో 21.75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు కొత్త సూగూరు గ్రామంలో 21.75 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి 12 లక్షల రూపాయలతో అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం గ్రామంలోని తాగు నీటి ఎద్దడిని తీర్చేందుకు తవ్వించిన బోరుబావిని ప్రారంభించారు బునాది పురం గ్రామంలో పాఠశాల ల్యాబ్ ను ప్రారంభించారు రంగాపురం గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన హమాలీ సంఘ భవనాన్ని ప్రారంభించి , 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు తోమాల పల్లి గ్రామంలో రూ 21.75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు శాఖాపూర్ గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మహిళా సంఘ భవనాన్ని ప్రారంభించి, 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న, అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు పెబ్బేరు మున్సిపాలిటీలో నీ చలిమిల్లలో 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన SC కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు 10 కోట్ల 76 లక్షల రూపాయలతో పెబ్బేరు మున్సిపాలిటీలో అమృత్ స్కీం ద్వారా చేపట్టే పను లకు శంకుస్థాపన చేసారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు పట్టణానికి రాబోయే 30 సంవత్సరాల వరకు తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు అమృత్ స్కీం ద్వారా 10 కోట్ల డెబ్బై ఆరు లక్షల రూపాయల వ్యయంతో ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ల నిర్మాణం చేపట్టి నీటి సరఫరా చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు అనంత రం 2 లక్షల రూపాయల వ్యయంతో కంచిరావుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో నేడు పండగ వాతావరణం నెలకొందన్నారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, లాంటి అనేక పథకాల ద్వారా గ్రామాలలో నిరుపేదలు నేడు ఎంతో ఆనందదాయకంగా ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు –ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, శ్రీరంగాపురం మండల నాయకులు శ్రీహరి రాజ, బీరం రాజశేఖర్ రెడ్డి, పెబ్బేరు మండల నాయకులు, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, రంగాపురం రామచంద్రారెడ్డి, గంధం రాజశేఖర్ , వెంకటేష్ సాగర్, దయాకర్ రెడ్డి, వెంకట్ రాములు, రామన్ గౌడు, భాను ప్రకాష్ రెడ్డి, వనపర్తి పెబ్బేరు మాజీ కౌన్సిలర్లు, అధికారులు మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా

(మొదటి పేజీ తరువాయి)

పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు– ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు–చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11–ఏ సీటు–లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

## ఇరాన్‌పై ఇప్పుడే దాడి ఎందుకు?

–అణు'భయాలతోనే ఇజ్రాయెల్ దాడులు..

– ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య 5 దశాబ్దాల వైరం

జెరూసలెం

'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరిట ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడులతో పశ్చిమాసియా అట్టుడుకిపోతున్నది. ఇజ్రాయెల్ ఇప్పటికిప్పుడు ఈ దాడులు చేయడానికి కారణం ఇరాన్ నిర్వహిస్తున్న 'అణు కార్యక్రమమే'నని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రోజులవ్యవధిలో ఇరాన్ 15 అణుబాంబులను తయారు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నదని, ఇప్పటికిప్పుడు తొమ్మిది అణ్వాయుధాలను ఏర్పాటుచేయగల యూరేనియం నిల్వలు ఆ దేశంలో ఉన్నట్టు ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ వర్గాలు చెప్తున్నాయి. ఇది తమ దేశ అస్తిత్వానికే ప్రమాదమని ఇజ్రాయెల్ భావించింది. పైగా అణు కార్యక్రమంపై ఓ ఒప్పందానికి రావాలంటున్న అమెరికా ప్రతిపాదనలను కూడా ఇరాన్ పట్టించుకోవట్లేదు. దీంతో ఇరాన్ 'అణు' సామర్థ్యాన్ని దెబ్బతీయాలన్న లక్ష్యంతోనే ఇజ్రాయెల్ ఇప్పటికిప్పుడు ఈ దాడులకు పాల్పడినట్టు అంతర్జాతీయ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**5 దశాబ్దాల నాటి వైరం!**

ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య శత్రుత్వం ఈనాటిది కాదు. దాదాపు అర్ధ శతాబ్దం క్రితమే ఈ రెండు దేశాల మధ్య వైరం ప్రారంభమైంది. గతంలో అమెరికాతో జతకట్టిన పహ్లావీ రాజవంశం 1979లో ఇరాన్ ఇస్లామిక్ విప్లవంతో అధికార పీఠాన్ని కోల్పోయింది. అనంతరం ఇరాన్ పాలనా పగ్గాలను చేపట్టిన అయతుల్లా ఖమేనీ వర్గం అమెరికా పట్ల ద్వేషంతో మెలగసాగింది. నాటి నుంచి ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య శత్రుత్వం క్రమంగా పెరిగింది. ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఇజ్రాయెల్ ప్రయత్నిస్తున్నదని ఖమేనీ ఆరోపిస్తూ వస్తున్నారు. దీంతో దశాబ్దాల నుంచే రెండు దేశాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. కానీ, ఆ దాడుల్లో తమ ప్రమేయం లేదని రెండు దేశాలు ఖండించడంతో ఈ సంఘర్షణను 'షాడో వార్' అని పిలవడం మొదలుపెట్టారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ

**-వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి గారు**



**సామాజిక తెలంగాణ ప్రతినిధి**

అల్లాదుర్గ్ మండల పరిధిలోని 1.సీతానగర్ 2.సీతానగర్ తండాలో 3. బయిరందిబ్బ 4.ముప్పరం గ్రామాల లో ఈరోజు మన ప్రియతమ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా గారి ఆదేశానుసారం తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారుఅనంతరం శేషారెడ్డి గారు మాట్లాడు తురాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని శేషారెడ్డి గారు అన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేరుతో మోసం చేసింది అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల దౌర్భాగ్య చేతకాని మాజీ ఎమ్మెల్యే వారి సొంత గ్రామంలోనే ఎంతో మంది నీరు పేదలు ఉన్న వారికి ఒక్క ఇల్లును కూడా ఇవ్వలేదు ఏ రోజు కూడా వారిని ఆదుకున్న పాపాన పోలేదు కానీ మన ప్రియతమ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా గారు మన అందోల్ నియోజకవర్గం లో ని అల్లాదుర్గ్ మండలంలోని అన్ని గ్రామాలకు మాత్రం అధిక మొత్తం లో ఇండ్లను ఇచ్చి పేద ప్రజలకు న్యాయం చేస్తున్నామని ఈ సందర్భంగా శేషారెడ్డి గారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం మండలానికి 400వందల ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా మరికొన్ని మంజురు అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు దిగులు చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు.

మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని శేషారెడ్డి గారు కోరారు ఈ కార్యక్రమాలలో ఏఈ కౌశిక్ పంచాయతీ కార్యదర్శి అనిత సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు కిషోర్ సెట్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బె తయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ విట్టల్ రెడ్డి విట్టల్ యాదగిరి సీతానగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగయ్యయువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేతయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు సాయిలు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు కిష్టయ్య, కుమార్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు

**జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్**
**-టీం లీడర్ తహసీల్దార్ శ్రీనివాస్,టీం లీడర్ నాయబ్ తహసీల్దార్ అరుణ్ కుమార్**
**-గిర్దవర్ లు భూమయ్య, శ్యేమెషోద్దీన్**
**-తక్కళ్ళపల్లి, ధర్మారం గ్రామములో గ్రామ రెవెన్యూ సదస్సు**



**జగిత్యాల జిల్లా బ్యూరో (సామాజిక తెలంగాణ న్యూస్)**

జగిత్యాల జిల్లా తక్కళ్ళపల్లి, ధర్మారం గ్రామములో, గ్రామ రెవెన్యూ సదస్సులను రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ గౌడ్ పరిశీలించారు. భూ రికార్డుల లో తప్పుగా నమోదు అయిన విస్తీర్ణం గాని పట్టదారుల పేరు గాని, పట్టాదారు మరణించిన వారి వారసుల పేర్లు రికార్డులలో నమోదు గాని యెడల దరఖాస్తు చేసుకోనుటకు అవకాశం ఉంది అని ఇట్టి అవకాశం రైతులు అందరూ వినియోగించుకోగలరు అని జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ తెల్పినారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ తహసీల్దార్ శ్రీనివాస్,టీం లీడర్ నాయబ్ తహసీల్దార్ అరుణ్ కుమార్, గిర్ధవర్ లు భూమయ్య, శ్యేమెషోద్దీన్, సీనియర్ సహాయకులు గంగారాం, జూనియర్ సహాయకులు నిరంజన్, శ్రీనువాస్, రాజేందర్, భాస్కర్, గంగరాజం, జయ, సుజాత, రాము, సల్మాన్, తక్కళ్ళపల్లి ,ధర్మారం పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాజీ శాసనసభ్యులు దివంగత నేత కొత్తకోట దయాకర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించిన మాగనూర్ మండల నాయకులు





**మక్తల్ :జూన్ 13: సామాజిక తెలంగాణ న్యూస్:**

మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం కేంద్రంలో మాజీ శాసనసభ్యులు దివంగత నేత కొత్తకోట దయాకర్ రెడ్డి గారి 2వ వర్ధంతి సందర్భంగా దయాకర్ రెడ్డి గారి అభిమానులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ మక్తల్, దేవరకద్ర నియోజకవర్గాలు రెండు కళ్ళుగా భావించి ప్రజల్లో చేరగని ముద్ర వేసి దేశంలో ఒకే పార్టీలో ఉండి భార్యాభర్తలు శాసనసభకు వెళ్ళిన ఘనత కొత్తకోట దయాకర్ రెడ్డి గారి దంపతులది. కార్యకర్తలను ప్రేమతో పేరు పెట్టి పిలిచి వాల కష్ట సుఖాల్లో తోడు ఉంటూ! కార్యకర్తను తమ సొంత కుటుంబాల్లో ఒక్కడిగా భావించేవారు, తన ఇంటికీ వెళ్ళినా ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టి కడుపు నింపిన గుణం ఆయనది. ఆయన మన మధ్య ఇప్పుడు లేకపోయినా ఇప్పుడికీ ఆయనను కార్యకర్తలు గుర్తు చేసుకున్నప్పుడల్లా వాళ్ళ హృదయాలు కన్నీటితో తడుస్తూనాయి అంటే దయాకర్ రెడ్డి గారు అంటే ఏంటో దానికి నిదర్శనం ఇదే! ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎందరినో నాయకులుగా తయారుచేసినారు , కార్యకర్త స్థాయి నుంచి నాయకులుగా తీర్చిదిద్దారు. ఆయన తయారుచేసిన నాయకుల్లో నేడు మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా ఒక్కరూ! దయాకర్ రెడ్డి గారి ఆశయ సాధనలో మనం అందరం భాగం అవుదాం అన్నారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు & బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తిప్పయ్య, ఉపసర్పంచ్ సుధాంజనేయులు, యాకుబ్ అలీ, పూంజనూర్ మహాదేవ్, వేణుగోపాల్, బివియన్ నరేష్, తాయప్ప, వాకిటి వాభి, మారెప్ప, టి.రమేష్,రవి, సురేష్, మహేష్, కృష్ణ రెడ్డి, పి.నర్సింలు ఆంజనేయులు గౌడ్,మహాదేవ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టుగా డబ్బా గ్రామం ఎంపిక

**రైతులకు 'నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్'పై వివరణ**



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతి నిది**

ఇబ్రహీంపట్నం మండలం, డబ్బ గ్రామం లో.కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన 'నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పథకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు డబ్బ గ్రామంలో సదస్సు నిర్వహించారు. సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఇబ్రహీంపట్నం మండలంలో డబ్బ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు.ఈ సదస్సులో అధికారులు మాట్లాడుతూ, పంట సాగులో రైతులు రసాయన ఎరువులు, పురుగుల మందులపై అధికంగా ఆధారపడటాన్ని తగ్గించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. దీని ద్వారా రైతుల పంట పెట్టుబడి భారాన్ని తగ్గించవచ్చని, అలాగే గోమూత్రం, ఆవు పేడతో సహజంగా తయారయ్యే బీజమృతం, జీవామృతం వంటి వాటిని ఉపయోగించి నేల సారాన్ని పెంపొందించవచ్చని వివరించారు. రసాయన అవశేషాలు లేని స్వచ్ఛమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయడం ఈ కార్యక్రమం ద్వారా సాధ్యమవుతుందని రైతులకు తెలియజేశారు.డబ్బ గ్రామం పైలెట్ గ్రామంగా ఎంపికైనందున, రైతులు తమ వ్యవసాయ భూమిలో కనీసం ఒక ఎకరం విస్తీర్ణంలో సహజ వ్యవసాయాన్ని చేపట్టడానికి ముందుకు రావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్,మాజీ ఎంపీటీసీ శాంత జీవన్, ఏఈఓలు సాయికృప, వినోద్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు. సహజ వ్యవసాయ పద్ధతులు, వాటి ప్రయోజనాలపై అధికారులు రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.

# ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం.

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుక దేవి, దోమ మండల విద్యాధికారి వెంకట్**





**సామాజిక తెలంగాణ జూన్ 13/ దోమ మండలం**

పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. పాండు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, మండల విద్యాధికారి ఇ.వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో టీఎల్ యం ఆధారిత ఎఫ్ఎల్ఎన్ ద్వారా నైపుణ్యం అనుభవం గల ఉపాధ్యాయులచే నాణ్యమైన బోధన అభ్యాసన జరుగుతుందని కావున గ్రామస్తులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవితకు బాటలు వేయాలని సూచించారు. మండల విద్యాధికారి వెంకట్ మాట్లాడుతూబిప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి కంప్యూటర్ ఆధారిత ఏ10ద్వారా బోధన అభ్యాసన జరుగుతుందని ఉచిత పుస్తకాలు వర్క్ బుక్కులతో పాటు నోటు పుస్తకాలు ఉచిత ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని విద్యార్థుల అభివృద్ధి కోసమే నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాల్సిందిగా సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండు మాట్లాడుతూ బడిబాటలో భాగంగా ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేలా అవగాహన కల్పించామని ప్రాథమిక పాఠశాలకు అనుబంధంగా పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు గురించి విద్యార్థుల్లో తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధికై నిరంతరం పాఠశాలలో పనిచేస్తున్నామని కావున తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఎంఓ రామ్ మస్తాన్, సిఎంఓ రజిని, పాఠశాల ఏఏపీసీ చైర్ పర్సన్ లు రేనమ్మ, సుజాత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్, జెడ్పిహెచ్ఎస్ మోత్కూర్ ఇంచార్జ్ బాలరాజు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనసూయ, పిఎసిఎస్ డైరెక్టర్లు మల్లేశం, శ్రీనివాస్ గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, అంగన్వాడి టీచర్లు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిది**

ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం గ్రామాన్ని విద్యారంగం వైపు మరింత దగ్గర చేసింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్‌లు పంపిణీ చేయడంతో పాటు, గ్రామస్థాయి సంఘాల భాగస్వామ్యం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తనుగుల రమేష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లింగంపల్లి లక్ష్మి, మాజీ ఎంపీటీసీ దేశెట్టి శాంతా- జీవన్, డబ్బ వీడీసీ అధ్యక్షులు జనా శంకర్ ఉపాధ్యాయులు మండలోజు అశోక్, అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్, ఆడెపు నరేష్, అల్లాడి హరి ప్రసాద్, వేముల నర్సయ్య అంగన్‌వాడీ టీచర్ సుందరగిరి గంగామణి, మహిళా సంఘ అధ్యక్షులు గౌతమి, చామంతి, మేరీ మరియు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం మండలంలో
# ఎంఈఓ పర్యటన
### విద్యా సంవత్సర పటిష్టతకు కీలక సూచనలు

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 13/ సామాజిక తెలంగాణ**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) మండలంలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో, మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ శుక్రవారం పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. 2 ఇన్ క్లైయిన్, నేతాజీ, కూలీ లైన్, మరియు మేదర బస్తీలలోని పాఠశాలల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్శనలో అడ్మిషన్ ప్రక్రియ, అక్షరాభ్యాస కార్యక్రమం, మరియు బడిబాట కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు.పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రక్రియ, అక్షరాభ్యాస కార్యక్రమం ఎంతవరకు పూర్తయ్యింది అనే అంశాలపై ఎంఈఓ ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బడిబాట కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా కొనసాగించాలని ఆయన సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన ఆవశ్యకతను డాక్టర్ ప్రభుదయాల్ నొక్కి చెప్పారు. దీనికి సంబంధించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంపై ఎంఈఓ దృష్టి సారించారు. అకడమిక్ పరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రధానోపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థను పటిష్టం చేయడానికి అందరూ కృషి చేయాలని ఎంఈఓ విశ్లేషించారు. మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన, మరియు సామాజిక భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. సూచనలు అమలు చేయడం ద్వారా కొత్తగూడెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటాయని ఆశిస్తున్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ చంద్రకళ



**దేవరకొండ: సామాజిక తెలంగాణ, జూన్ 13**
దేవరకొండ పట్టణం లోగల శివాజీ నగర్ 11వ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో దేవరకొండ సిడిపిఓ చంద్రకళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరిని అంగన్వాడీ కేంద్రంలో పేర్లు నమోదు చేయించుకోవాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి కేంద్రంలో విద్యతో పాటుగా నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన అంగన్వాడి సెంటర్లలో నూతన విద్యా విధానంలో భాగంగా అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు ప్రీ స్కూల్ యాక్టివిటీస్ నేర్పించడం కూడా జరుగుతుందని చంద్రకళ అన్నారు. సంబంధించిన అంగన్వాడి కేంద్రాలలో నర్సరీ ఎల్కేజీ యూకేజీ బుక్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని, కాబట్టి ప్రతి ఒక్క తల్లిదండ్రులు అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో ఈరోజుఎగ్ బిర్యానీ పిల్లలకు అందజేయడం జరిగిందని సిడిపివో చంద్రకళ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓ అనురాధ సూపర్వైజర్స్ ఎం విజయలక్ష్మి డి చిట్టెమ్మ అంగన్వాడి టీచర్ పద్మావతి ఆసియా తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం



**గండీడ్ జూన్ 13 (సామాజిక తెలంగాణ)**
మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులచే సామూహిక అక్షరాబ్యాసం చేయించడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,బి.మల్లేష్, కె.వెంకటయ్య,కె.సికిందర్, కె. తుకారం మరియు గ్రామ నాయకులు గొడుగు కొండయ్య, దాసరి కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ పెంటయ్య,బి.రాములు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన బిఆర్ఎస్ నాయకుని
# కుటుంబానికి బియ్యం వితరణ

### అమ్మ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆకుల మురళి మోహన్ గౌడ్

**సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 13 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా పనిచేసిన గడ్డి నర్సయ్య మరియు తన కుమారుడు గడ్డి నరేందర్, తల్లి ఎల్లవ్వ మూడు వారాల్లో ముగ్గురు మరణించగా వారి కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆకుల మురళి మోహన్ గౌడ్ 50 కిలోల సన్నబియ్యాన్ని వారి సగృహానికి వెళ్లి అందజేశారు. వివరాల్లోకి వెళితే వారు మాట్లాడుతూ... వివిధ కారణాలవల్ల ఒకే కుటుంబంలో మూడు వారాల్లో ముగ్గురు మరణించడం చాలా బాధాకరమని, గడ్డి




నర్సయ్య ఉద్యమ సమయంలో చాలా చురుకుగా పని చేశారని గుర్తు చేశారు వివిధ కారణాలవల్ల ముగ్గురు చనిపోవడం కుటుంబానికి తీరని లోటని తెలిపారు. నర్సయ్య కుటుంబం రేక్కాడితే కాని డొక్కాడని కుటుంబం అని ఇట్టి విషయాన్ని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆకుల మురళీమోహన్ గౌడ్ కు బెస్త నరేష్ నిన్నటి రోజున తెలుపగా వెంటనే స్పందించి కుటుంబానికి అండగా నేనున్నానని ఎలాంటి ఆపద వచ్చినా వారికి తోడుంటానని తెలిపి ఈరోజు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు సుమారు 100 నిరుపేద కుటుంబాలను ఆదుకున్నామని తెలిపారు. ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి నర్సయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. కుటుంబ సభ్యులు ఆకుల మురళీమోహన్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు

# ఛలో ఖమ్మం గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభను విజయవంతం చేద్దాం.

### -ఎల్ హెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్

**సామాజిక తెలంగాణ జూన్ 13/ దోమ మండలం**
పరిగి నియోజకవర్గంలోని ఆఫీస్ లో ఛలో ఖమ్మం జూన్ 15 ఆదివారం రోజున జరిగే గిరిజన హక్కుల సాధనకై రాష్ట్రస్తాయి ఉద్యమ కార్యాచరణ సభ యొక్క కరపత్రాలు ఆవిష్కరించిన ఎల్ హెచ్ పి ఎస్ వికారాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్, నేనావత హరి నాయక్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో లంబాడిలా జనాభా సంఖ్యను ఎప్పటికైనా బహిర్గతం చెయ్యాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గోర్ బోలి బాషను అధికారికంగా గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలన్నారు గిరిజన రిజర్వేషన్ 10% ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని షెడ్యూల్ 9 లో చేర్చాలి కేంద్రంలో గిరిజనులకు ఉన్న 7.5 శాతం నుండి 1 శాతం రిజర్వేషన్ పెంచాలని అన్నారు బంజారా ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్ఛికంగా కాకుండా సాధారణ




సెలవుగా ప్రకటించాలని గిరిజనులు సాగు చేసుకుంటున్న లావని పోడు భూములను రాష్ట్ర ప్రభుత్వం పక్క పట్టాలు ఇవ్వాలని అన్నారు ప్రభుత్వం జారీ చేసిన ట్రైబ్యునల్ వెల్ఫేర్ జీవో 18 ట్రైబ్యునల్ అడ్వాయి జర్ కమిటీ ద్వారా ఎజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ అమలు చెయ్యాలి మైదాన ప్రాంతంలో ప్రతి జిల్లాలో ఐటీడీఎను ఏర్పాటు చెయ్యాలన్నారు. నూతనగా ఏర్పాటైనా తండా గ్రామ పంచాయితీలను రెవెన్యూ గ్రామ పంచాయితీలుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని పెండింగ్ లో ఉన్నా ట్రైకర్ నిధులను వెంటనే విడుదల చెయ్యాలని నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్నారు. ఈ హక్కుల సాధనకై గిరిజన ప్రజలు మేధావులు, యూవకులు, ఉద్యోగులు, నిరుద్యోగులు రాష్టం నలుమూల నుండి భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్పిఎస్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు వద్దయ్య శివ నాయక్, వికారాబాద్ జిల్లా కార్యదర్శి నేనావత్ హరి నాయక్, దోమ మండల అధ్యక్షుడు రవిందర్ నాయక్, కొర్ర బాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడిగా వందనపు ఆంజనేయులు



**చింతపల్లి జూన్13(సామాజిక తెలంగాణ)**
ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడుగా వందనపు. ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్య ఐక్యతకు కృషి చేస్తా. వందనపు.ఆంజనేయులు. చింతపల్లి మేజర్ న్యూస్. చింతపల్లి మండలం ఆర్యవైశ్య మహాసభ సమావేశాలు మాల్ ఊరే యాదయ్య గార్డెన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన వందనపు. ఆంజనేయులు ఆర్యవైశ్య మహాసభ చింతపల్లి మండల అధ్యక్షులుగా అందరు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గోడకొండ్ల, వీటి నగర్ కు చెందిన ఊరే . సురేష్ మండల ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా కొరివి .యాదగిరి, ఉపాధ్యక్షుడిగా కొక్కొండ. అరుణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీశేట్టి.. శ్రీనివాస్,నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ చైర్మన్ ముచ్చర్ల యాదగిరి,చింతపల్లి సాయిబాబా గుడి చైర్మన్ ధనుంజయ,ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,చింతపల్లి మండల బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్,చింతపల్లి మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్యులు దాచేపల్లి మధు, ప్రసాద్, ఉప్పల మోహన్,వి.కే.శ్రీను, కొరివి రాధాకృష్ణ,యాదయ్య, వంగాల. రమేష్ ,మాల్ పట్టణానికి చెందిన పోలిశెట్టి సత్యనారాయణ,శ్రీను, వాస శ్రీనివాస్,బండారు సీతారాములు, మానాల,శ్రీను, ఉప్పల రమేష్, మంచికంటి శంకర్,కే. వేణు మాల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు, చింతపల్లి మండలంలోని ఉన్న అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపుతున్నారు కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్ రెడ్డి




**జూన్ 13 సనత్ నగర్ సామాజిక తెలంగాణ**
సనత్ నగర్ రౌండ్ టేబుల్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి చేతులమీదుగా పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్నీ చేపట్టారు అనంతరం విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు ప్రైవేట్ స్కూల్స్ దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పోటీ పడుతున్నాయని దీనిని విద్యార్థులు తల్లిదండ్రులు గమనించాలని ప్రైవేట్ స్కూల్ల్కు ఫీజులు ఆకాశాన్ని అంటుతున్నాయని దిన్ని గుర్తించి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో పంపించాలని ఆంగ్లం, హిందీ, తెలుగు, ఉర్దూ, ఇలా అన్ని భాషలను ఒకటి నుంచి పదవ తరగతులను ఆపోసన పట్టిన ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్తున్నారని మంచి ర్యాంకులు కూడా సాధిస్తున్నారని అన్నారు విద్యార్థిని విద్యార్థులు చదువులో బాగా చక్కగా రాణించాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్లు బ్రహ్మచారి, మేరి , కమిటీ చైర్మన్ శ్రీదేవి, భాస్కర్ ,డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖలీల్ బేగ్, సనత్ నగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ ముదిరాజ్ , దుర్గేష్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల వ్యాపారం.

**-మున్సిపల్ కమిషనర్ కు వినతి.**
**-బుక్స్ లు, బ్యాగులు , యూనిఫాంలో అక్రమ విక్రయాలను అరికట్టండి.**
**-పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే . రాజేష్**




**చేవెళ్ల ప్రతినిధి (సామాజిక తెలంగాణ)**
చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల బుక్స్, బ్యాగులు ,యూనిఫాం అక్రమ విక్రయాలను, విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే . రాజేష్ కోరారు.శుక్రవారం నాడు ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) తరపున చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావుకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్ , లేకుండా సేట్టర్నో విద్యార్థుల కోసం అవసరమైన సామాగ్రి పెడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు అమ్ముతున్నారని పేర్కొన్నారు . నోటు పుస్తకాలు ,పుస్తకాలు అమ్మిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని విజ్ఞప్తి చేశారు. అలాంటి షాప్స్ ను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థలు ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా ,ఒరిజినల్ బిల్స్ ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంతో బుక్స్, యూనిఫామ్ షూస్, బ్యాగ్స్, స్టేషనరీ సామాన్లని... బయట సెటర్లో పెట్టి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు . వాటిని వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ ఉన్నారు.

## జగిత్యాల మైనార్టీ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ MPC & BiPC కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**-జగిత్యాల పట్టణం విద్యానగర్**
**-సంప్రదించాల్సిన నంబర్ 7207998973**

**జగిత్యాల జిల్లా బ్యూరో (సామాజిక తెలంగాణ న్యూస్)**
జగిత్యాల పట్టణం విద్యానగర్ లో గల మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ ఫస్ట్ ఇయర్ MPC, BiPC కోర్సులలో ప్రవేశానికి ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు RLC డా. దాసరి రాజేందర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి సదవకాశాన్ని పదవతరగతి పాస్ అయిన మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.

## బేగంపేటలో పలు భివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

**మాజీమంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



**జూన్ 13 బేగంపేట్ సామాజిక తెలంగాణ**
నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం బేగంపేట డివిజన్ లో పర్యటించి 76 లక్షల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ముందుగా స్విమ్మింగ్ పూల్ లో 48 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న షెడ్డు నిర్మాణం, ఎస్ ఎస్ ఫ్లోరింగ్, పెయింటింగ్ తదితర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం పాటిగడ్డ పార్క్ వద్ద 19.50 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న గేట్ ఏర్పాటు, టాయిలెట్స్ నిర్మాణం, ఎస్ ఎస్ ఫ్లోరింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వికార్ నగర్ లో 8.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సి సి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్ కు వచ్చే, పాటిగడ్డ పార్క్ లో కరాటే నేర్చుకునేందుకు వచ్చే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారికి కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వికార్ నగర్ లోని కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీ లైన్ పనులు పూర్తి చేయడం జరిగిందని, రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డి సి డాకు నాయక్, ఈ ఈ సుబ్రహ్మణ్యం, వాటర్ వర్క్స్ డీజీఎం ఆశిష్, శానిటేషన్ డి ఈ వెంకటేష్, ఎలెక్ట్రికల్ ఏ డి ఈ శివ దుర్గాప్రసాద్, కిషోర్, బి ఆర్ ఎస్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, నాయకులు శ్రీహరి, నరేందర్, శేఖర్, ఆరీఫ్, కిషోర్, మహేష్ యాదవ్, అఖిల్, మొయినోద్దీన్, గిరి, నాగరాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ రక్షణ కోసం..మహా యజ్ఞం..!

**-భక్తిశ్రద్ధలతో లక్ష జపం**
**-వైభవంగా శివపార్వతుల కళ్యాణం**
**-వేదమంత్రాలతో ఆలయ పరిసరాలు**
**-ఆహ్మదాబాద్ మృతులకు నివాళులు**

**జహీరాబాద్ సామాజిక తెలంగాణ ప్రతినిధి జూన్ 13**
ఝరాసంగం:లి విశ్వంలోని సకలప్రాణి కోటికి మృత్యు భయం తొలగి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మృత్యు మహాయజ్ఞం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. శుక్రవారం ఉదయం 10:45 గోపూజ, గణపతి పూజ, యాగశాల ప్రవేశం, 11 గంటలకు మృత్యుంజయ మహా యజ్ఞం ప్రారంభించారు. వైదిక



పాఠశాల విద్యార్థులు, భక్తులు "ఓం త్రయంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం ఉర్వారుకమివ బంధనాన్ మృత్యుర్మోక్షీయ మామృతాత్" అనే మంత్రాన్ని లక్ష సార్లు జపించారు. 12:55 నిమిషాలకు భక్తులు, అర్చకులు మృత్యుంజయ మహా యజ్ఞాన్ని పూర్ణాహుతి, మహా మంగళ హారతి నిర్వహించారు. ఆలయ పరిసరాలు అర్చకుల మంత్రోచ్చారణ నడుమ మృత్యుంజయ మహా యజ్ఞం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 5:15 నిమిషాలకు శివపార్వతుల ఉత్సవ మూర్తులకు కళ్యాణోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఉత్సవ కమిటీ సభ్యులు సమర్పించారు. శివపార్వతులకు 21 రకాల పుష్పాలు, ఆరు రకాల పత్రాలతో స్వామివారికి సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహంత్ డాక్టర్. సిద్దేశ్వరానందగిరి మహరాజ్, హైదరాబాద్, జహీరాబాద్, నారాయణఖేడ్ కు చెందిన పలువురు భక్తులు యజ్ఞంలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. గురువారం ఎయిర్ ఇండియా ప్రమాదంలో మృతి చెందిన మృతులకు భక్తులు, పీఠాధిపతులు నివాళులర్పించారు.

## బి జె ఆర్ భవనంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా సన్మానం ...

**-డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ ఆయన ఆశయాలను కొనసాగిస్తాం**
**- మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి అందుకే దేవుని మీద గాని మహానుభావుల మీద గాని ఆధారపడవద్దు.**
**-నా దేశ సమస్యలకు నా జాతి సమస్యలకు మధ్య సంఘర్షణ వస్తే ముందు నా జాతికి ప్రాముఖ్యం ఇస్తాను.**
**-ఒక గుడి కడితే వెయ్యి మంది బిక్షగాళ్ళు తయారవుతారు అదే ఒక బడి కడితే వెయ్యి మంది మేధావులు తయారవుతారు.**

**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)**
సిద్దిపేట జిల్లా లో డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ భవనం లో నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికైన సందర్భంగా



వారి అందరితో ప్రమాణ స్వీకారం చేయించి వారికి శలువ తో ఘనంగా సత్కరించారు. ఇందులో ఎన్నికల కమిటీ రామ్ చంద్రం వారి చేతుల మీదుగా అందరితో ప్రమాణ స్వీకారం చేయించారు.అంబేద్కర్ గారు ఉన్నప్పటి నుండి నేటి వరకు మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కోసం పీడిత వర్గాలను ఏకం చేసిన ఘనత వారికే దక్కుతుంది అని అన్నారు. ఎర్ర మహేందర్ మాట్లాడుతూ... నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ కుల పెద్దల సహాయ



సహకారాలతో వారి యొక్క సూచనలు తీసుకుంటూ ముందుకు వెళ్తానని చెప్పారు. ఎన్నికల కమిటీ సభ్యులు మాకు ఎంతో సహకరించారు.దబ్బేట శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశామని చెప్పారు.తొంటోళ్ల పర్శరాములు,గజ్జల హరికృష్ణ,ఆకారం స్వామి,గడ్డం బాలకిషన్,గుడికందుల నరేష్ , యేసు, బయ్యారం యాదగిరి,అశోక్,నర్సింలు గడ్డం బాబు, ఆకారం స్వామి వివిధ ప్రజా సంఘాలు ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు

**అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**భువనగిరి, జూన్ 13సామాజిక తెలంగాణ**
మహిళా శిశు,దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ,యాదాద్రి భువనగిరి జిల్లా,వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు "ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం,ఉదయం 10.00 గంటలకు,ప్రభుత్వ జూనియర్







కళాశాల భువనగిరి ఆవరణలో స్థానిక సంస్థల అదనపు,కలెక్టర్ భాస్కర్ రావు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవ ర్యాలీ జెండా ఊపి ప్రారంబించారు.బాలకార్మిక నిర్మూలన దినోత్సవానికి సంబంధించిన పోస్టర్స్ మరియు కరపత్రాలను రిలీజ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ బాల కార్మిక చట్టాల గురుంచి మరియు కర్మగారాలు ఫ్యాక్టరీ . హొటల్స్.కిరాణషాపులు ఇటుకబట్టీలు.కోళ్ల ఫారాలలో, 18 సంవత్సరాల లోపు బాలలను పనులలో పెట్టు కున్నట్లయితే యాజమనులపై కేసులు నమోదు అవుతా యని.ఒకవేళ పిల్లలను పనిలో పెట్టుకు న్నట్లయితే 2 సంవత్స రాల జైలు శిక్ష,50 వేల రుపాయాల జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి గ్రామాలలో , పట్టణాలలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా చట్టాల గురించి అవగాహన కార్యక్రమాలు జరిపించా లన్నారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి, నరసింహ రావు ర్యాలీలో పాల్గొని షాపు యజమానులు బాల కార్మికులను పనిలో పెట్టుకోకూ డదని,కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి,డి ఐ ఈ ఓ రమణీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి,సిడీపిఓ శైలజ లేబర్ అధికారి మోయిజుద్దీన్,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ,సఖీ విభాగం డి ఎల్ ఎస్ ఏ సిబ్బంధి,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంధి స్కోప్ ఎన్జిఓ అంగన్వాడీ టీచర్లు విద్యాశాఖ సిబ్బంధి,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐటియు పోరాటంతో రెడ్డీస్ ల్యాబ్ కార్మికులకు 13030 వేతన పెంపు

**-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**మిర్యాలగూడ ప్రతినిధి// జూన్ 13:(సామాజిక తెలంగాణ):-**
కార్మికుల సంక్షేమాని కోసం సిఐటియు రాజీలేని పోరాటాల నిర్వహిస్తుందని దానిలో భాగంగానే డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ యూనిట్ ఫైవ్ పెద్దదేవలపల్లిలో పర్మినెంట్ కార్మికులకు ఉన్న వేతనం పైన 13030 రూపాయలు పెంచుతూ అగ్రిమెంట్ చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు హైదరాబాదులో జెసిఎల్ సమక్షంలో



అగ్రిమెంట్ జరిపి పరస్పర ఒప్పంద పత్రాలు తీసుకోవడం జరిగిందన్నారు. యూనిట్ ఫైవ్ యాజమాన్యం కృష్ణారావు వంశీకృష్ణ అంజయ్య చర్చలో పాల్గొన్నారని చర్చలు ఉత్సవ పూర్వకాలంలో విజయవంతమైన తెలియజేశారు యాజమాన్యాలు కార్మికులు హక్కులను విధులను గుర్తిస్తే ఎంతటి విజయాలైన సాధించవచ్చున్నారు. జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున హాజరై సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ శ్రీను, ఎస్ వేణుగోపాల్, సత్యనారాయణ, ప్రసాద్, సింగం సైదులు, తదితరులున్నారు.

# నేడు వరల్డ్ బ్లడ్ డోనర్ డే

### తలసీమియా పిల్లల కోసం కామినేని హాస్పిటల్స్ రక్తదాన శిబిరం

**ఎల్బీనగర్ , జూన్13, సామాజిక తెలంగాణ:** కామినేని హాస్పిటల్స్, ఎల్‌బి నగర్ వారు ప్రపంచ రక్త దాతల దినోత్సవం (వరల్డ్ బ్లడ్ డోనర్ డే) సందర్భంగా తలసీమియా పిల్లల కోసం రక్తదాన శిబిరంను ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 4:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది అని కామినేని హాస్పిటల్స్ పిడియాట్రిక్ విభాగం హెడ్ మరియు సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ నరసింహారావు, బ్లడ్ సెంటర్ హెడ్ డాక్టర్ వివేకానంద, తలసేమియా ప్రోగ్రాం నిర్వాహకులు గ్రూప్ హెడ్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా పిల్లలకు తమ హాస్పిటల్ లో ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుంది అని తెలిపారు. వారి సహాయార్థం రక్త దాతలు శిబిరానికి వచ్చి రక్తం ఇవ్వాలని కోరారు. రక్త దాతలకు ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు.

## వాహనాలు తనిఖీ చేస్తున్న ఏఎస్ఐ కృష్ణ




**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**
మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని తంప్లూర్ చౌరస్తా వద్ద ఏఎస్ఐ కృష్ణ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు ఏఎస్ఐ కృష్ణ మాట్లాడుతూ మద్యం సేవించే వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని, టు వీలర్ వానరాలు హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెనని, వాహనాలకు సరైన పత్రాలు ఉండాలని, లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని మైనరులు వాహనం నడిపితే వారికి కఠినంగా శిక్ష ఇస్తారని ఏఎస్ఐ కృష్ణ తెలిపారు, ఈ కార్యక్రమంలో దేవదాస్, కృష్ణ,పోచయ్య పాల్గొన్నారు

## జూన్ 15న నగర సంకీర్తన



**జహీరాబాద్, సామాజిక తెలంగాణ ప్రతినిధి జూన్ 13**
జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో జూన్ 15 న గడి మొహల్లా లోని హనుమాన్ మందిరంలో 159 వ నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి డాక్టర్ వినోద్ ప్రభు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం లో హరేకృష్ణ మహామంత్ర జపం, ప్రభుపాదుల ప్రార్థన, శ్రీ కృష్ణ కీర్తనలతో శోభాయాత్ర, సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి విభిషణ్ ప్రభు ద్వారా సత్సంగ ప్రవచనం చివరగా నర్సింహ హారతితో కార్యక్రమం ముగుస్తుందని ఆయన వివరించారు. భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంకీర్తన లో పాల్గొని దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఐక్యూ జెడ్ 10 లైట్ జూన్ 18న ఆవిష్కరణ..



**బషీర్ బాగ్, జూన్ 13 (సామాజిక తెలంగాణ) :** అధిక పనితీరు గల స్మార్ట్ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యు జెడ్ 10 లైట్ 5జి ను జూన్ 18న మార్కెట్ల లోకి విడుదల చేయనున్నట్లు ఐక్యూ తెలిపింది. చురుకైన జీవనశైలి ఉన్న విద్యార్థులు, వినియోగదారుల కోసం నిర్మించబడిన థాంక్యూ జెడ్ 10 లైట్ రోజువారీ అవసరాలను నిర్వహించ డానికి రూపొందించబడిందనీ పేర్కొంది. తరగతులకు హాజరు కావడం, కనెక్ట్ అయి ఉండటం వీడియోలను ప్రసారం, రీల్స్ ద్వారా స్క్రోల్, ప్రయాణంలో గేమింగ్ లేదా బహుళ యాప్లతో మల్టీ టాస్కింగ్ వంటివి చేసుకోవచ్చని ప్రకటించింది. రోజంతా సరిపడ బ్యాటరీ జీవితం మృదువైన 5జీ కనెక్టివిటీతో రోజువారీ హడావిడి, వినోద కోరికలకు అనుగుణంగా ఉంటుందనీ తెలిపింది. 6000 ఎంఏహెచ్ బ్యాటరీని ప్యాక్ చేస్తున్న జెడ్ 10 లైట్ 5 జీ పోర్టబిలిటీపై అల్ట్రా-ఎండ్యూరెన్స్ అందిస్తుందనీ ప్రకటించింది. i ఐక్యూ జెడ్ 10 లైట్ అనేది సెగ్మెంట్లోని అతిపెద్ద బ్యాటరీ 5జీ స్మార్ట్ఫోన్ అని పేర్కొంది.

# రైతుల సమస్యలు పరిష్కారం కొరకు భూభారతి చట్టం





### తహసీల్దార్ అంజి రెడ్డి సేవలు భేష్ అని ఖితాబు ఇచ్చిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు

**భువనగిరి,జూన్ 13సామాజిక తెలంగాణ**
భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరమవుతాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం,చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం రోజు భువనగిరి మండలం లోని పెంచికల్ పహాడ్,గ్రామంలో తహసీల్దార్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన భూ భారతి రెవిన్యూ సదస్సు లో పాల్గొని భూభారతి రెవెన్యూ సదస్సు,సందర్శించి నిర్వహణ తీరును పరిశీలిం చారు. భూ భారతి రెవిన్యూ సదస్సు లో రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం,2025, రెవెన్యూ గ్రామసభల పై రైతులు ప్రత్యేకంగా అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులను పక్కాగా వినియో గించుకోవాలన్నారు,అధికారులు పహానీ లతో రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి సమస్యలు పరిష్కార దిశగా రైతులకు అవగాహన పరచడం జరుగుతుందన్నారు. అందుక నుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ ద్వారా సహకరిస్తున్నామనిఅనంతరం దరఖాస్తులను స్వీకరిస్తు న్నామని రైతులకు తెలియజేశారు. భూ భారతి చట్టంలో రైతుల భూముల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేశారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ లు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు.రైతుల సమస్యలను పరిష్క రించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలి

-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్
-నేరాల నివారనే లక్ష్యంగా పని చేయండి
-వార్షిక తనిఖీల్లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
-గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి
-సారంగాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులు ,సిబ్బంది పనితీరు భేష్





**జగిత్యాల జిల్లా బ్యూరో (సామాజిక తెలంగాణ న్యూస్)**
ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. వార్షిక తనిఖీ లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 S విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ, అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. 1993 సంవత్సరంలో సారంగాపూర్ మండలం బట్టపల్లి పోతారాం, నేరెళ్ల మధ్యదారిలో రోడ్డు పై మావోయిస్టులు అమర్చిన మందు పాత్రర పేలి అమరుడైన కానిస్టేబుల్ రాజయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ,సారంగాపూర్ ఎస్.ఐ లు దత్తాద్రి, సదకర్, కుమారస్వామి, సుధీర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి

-పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి
-ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజు కుమార్ గౌడ్,ఉపాధ్యక్షుడు తేజ,




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ జూన్ 13:**
వికారాబాద్ జిల్లా కేంద్రంలో నీ బస్టాప్ లో నిరసన తెలియచేయడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజుకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బస్ పాస్ ఛార్జీలు 20 శాతం పెంచడం సరికాదు గతంలో 1150 రూపాయలు ఉంటే ఇప్పుడు 1400 వందలకు పెంచింది రాష్ట్ర ప్రభుత్వం. జిల్లా లో మారు మూల ప్రాంతాలనుండి చదువుకోడానికి పేద విద్యార్థులు మండలాలకు అలాగే జిల్లా కేంద్రానికి వస్తుంటారు. ఇప్పటికే విద్యార్థులు బస్ పాస్ ఛార్జీలు కట్టలేక తల్లితండ్రుల పై ఒత్తిడి తెస్తుంది,బస్సు చార్జీలు తగించాల్సింది పోయి ప్రభుత్వం ఆర్టీసీ బస్ పాస్ చార్జీలను 20% పెంచడం సరికాదు అలాగే విద్యార్థుల పై ఒత్తిడి తీసుకురావడమే కాక విద్యార్థుల తల్లిదండ్రులు చెమట చిందించి పూట గడవక ఇబ్బంది పడుతూ విద్యార్థుల భవిష్యత్తు చదువు ఆ విద్య అందుకోవడానికి విద్యార్థులని విద్యార్థుల తల్లిదండ్రులు చెమటోడ్చి పనిచేస్తూ విద్యార్థులను చదువుల కోసం మండలాలలకి జిల్లా కేంద్రంలోనీ కళాశాలకు పంపడం జరుగుతుంది ఇట్లాంటి పరిస్థితులలో ఛార్జీల పెంపు నిర్ణయం సరికాదు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బస్ పాస్ చార్జీలను తగ్గించాలని, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు అందించాలని అదే విధంగా ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి వాటిని సమయానికి అనుకూలంగా నడిపించాలని ఎస్ ఎఫ్ ఐ, వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది లేని యడల పెద్ద ఎత్తున్న జిల్లాలో బస్సు నడవకుండా ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ జిల్లా నాయకులు రెహాన్ సిద్దు,అభిషేక్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు 6 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన గట్టు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బలిగేర ఏసన్న మాదిగ

**-రాజకీయ పదవులు,రాజ్యాధికారం అంటే ఒక్కరి సొత్తు కాదు - అందరి సొత్తు అని తెలిపిన నాయకుడు దివంగత మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు గారు**

**-రాష్ట్ర ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు గారి విగ్రహాన్ని గద్వాల నడిబొడ్డున నిలబెట్టి - ఆయన ఆత్మకు శాంతి చేకూర్చేలా కృషి చేయాలి.**

**-బలిగెర ఏసన్న మాదిగ గట్టు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు**



**జోగులాంబ గద్వాల జిల్లా(సామాజిక తెలంగాణ దినపత్రిక) జూన్ 12 :** శుక్రవారం గట్టు మండల కేంద్రంలో లిమాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు గారి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి భువనేశ్వరి గారితో పాటుగా వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు గట్టు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న మాదిగ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గట్టు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న మాదిగ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు అట్టడుగు బీసీ (వాల్మీకి) కులంలో నుండి జన్మించి రాజకీయం లో గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయిలో ఎదిగే కొద్ది ఒదిగి ఉంటూ రాజ్యాధికారం ద్వారానే పేద ప్రజల బ్రతుకులు బాగుపడతాయని భావించి అణగారిన కులాల ప్రజలను రాజ్యాధికారం వైపు దిశగా వారిని చైతన్యపరిచి వారి అభ్యున్నతికై ఎమ్మెల్యేగా గెలుపొంది పేద ప్రజల కష్టాలను తీరుస్తూ...పేద ప్రజల ఇంటిలో చిరు దీపంలా కొలువైన మహా యోధుడు మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు అని అన్నారు.నడిగడ్డలో రాజ్యాధికారం అంటే ఒక్కరి సొత్తు కాదు అందరి సొత్తు అని భావించి, రాజకీయ ఓనమాలు నేర్పిన కురువృద్ధుడు,అట్టడుగు కులాల ప్రజలకు రాజకీయం లో ఆదర్శవంతుడు మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు అని అన్నారు. నియోజకవర్గంలో పల్లె పల్లెనా, గ్రామ గ్రామాన ప్రజలందరితో మామ ల్,బావ,అల్లుడూ తమ్ముడు అంటూ ఆత్మీయ పిలుపులతో పిలిచి బంధు ప్రీతిలా ఆత్మీయ బంధువు మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు అని అన్నారు.బీసీ కులస్తులకు బోయ అనేపదం కాకుండా వాల్మీకిగా శాశ్వత గుర్తింపు తీసుకువచ్చిన ముందు చూపు ఆలోచన కర్త మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు అని అన్నారు.వాల్మీకి సోదరులను ఎస్టీ జాబితాలో చేర్చినట్లైతే వాల్మీకి సోదరులు అన్ని రంగాలలో బాగుపడాలి అనే గొప్ప లక్ష్యంతో గ్రామ గ్రామాన బీసీలను చైతన్యపరిచి ఎస్టీ జాబితాలో చేర్చుటకై పోరాటం వైపు నడిపించిన పోరాట మార్గదర్శి రాజకీయ ధైర్యశాలి మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పెద్దాయన ఆశయం వర్ధిల్లే విధంగా బీసీలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే గట్టి భీముడు గారు నియోజకవర్గ ప్రజలకు అందించిన సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గద్వాల నడిబొడ్డున కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన జీవితాన్ని ఆదర్శవంతంగా తీసుకొని రాజ్యాధికారం వైపు పయనించే దిశగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తట్ట మహేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ముక్కెరన్న,బలిగేర మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,బాసు గోపాల్,బాసు వెంకట్రాములు,బాసు సాయి,బలిగేర డేవిడ్,పిలిప్పి తదితరులు పాల్గొన్నారు

# కొండల్ రెడ్డి జన్మదినం సందర్భంగా పేద విద్యార్థుల నోట్ బుక్స్ పంపిణి





**భువనగిరి, రూరల్ జూన్ 13సామాజిక తెలంగాణ** భువనగిరి మండలం లోని అనంతారం, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఫక్కిరు కొండల్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల ప్రాథమిక పాఠశాల,విద్యార్థులకు సల్ల పాండు సౌజన్యంతో సుమారు 510,నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది,అలాగే గ్రామంలో ముగ్గురు దివ్యాంగులకు,కొండల్ రెడ్డి వీల్ చైర్లు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ, నిత్యం,పేద ప్రజలకు మరియు ప్రభుత్వ,పాఠశాల విద్యార్థులకు తన వంతు సహాయం అందజేస్తున్న ఫకీర్ కొండల్ రెడ్డి,ఆయురారో గ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా దీవించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ విఠల్ వెంకటేశ్, వినోద, శోభ, సరిత,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర మహేష్ శ్రీనివాస్ జహంగీర్,వెంకటరెడ్డి, అఖిల్,హర్షిత్ వంశీ,శివ,బన్నీ తరుణ్ తదితరులు పాల్గొన్నారు .

# గోదావరిఖని రెండు కార్పొరేట్ ఒకే పేరు ఉన్న ప్రైవేటు పాఠశాలలో అసలు ఏం జరుగుతుంది ఉన్నత విద్య అధికారులు ఈ ప్రాంతంలో ఉన్నారా లేరా

**-ఒకే పోలికలో ఉన్న ట్విన్స్ చూసి మనం ఆశ్చర్య పోతాము అలాగే ఖనిలో ఓ కార్పొరేట్ విద్యాసంస్థ పేరు నాకే పర్మిషన్ ఉంది అని నాకే ఉందని మాటల యుద్ధం నెలకొంది**



**13జూన్ సామాజిక తెలంగాణ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** కార్పొరేట్ పేరు ఉన్న విద్య సంస్థ నాది అంటే నాది అని అంటున్నా రెండు విద్యాసంస్థల నిర్వాహకులు గోదావరిఖనిలో కార్పొరేట్ పేరున్న ప్రైవేటు పాఠశాల గతంలో సంజయ్ గాంధీ నగర్ లో ఉండేది ఇప్పుడు అక్కడ వేరే ప్రైవేటు పాఠశాల కొత్తగా నెలకొల్పినారు అయితే గతంలో సంజయ్ గాంధీ లో ఉన్న ప్రైవేటు పాఠశాల ఇప్పుడు అర్ధాంతరంగా వేరే చోటికి సప్తగిరి కాలనీలోకి షిఫ్టింగ్ అయినది ఇది అందరికీ తెలిసిన విషయమే అయితే ఇక్కడే అసలు ట్రస్ట్ మొదలవుతుంది అది ఏమనగా పేరు ఉన్న కార్పొరేట్ సంస్థ పేరు మా విద్యాసంస్థలకే పర్మిషన్ ఉన్నది అని సప్తగిరి కాలనీ సంబంధించిన విద్యా సంస్థ వాళ్ళు బహిరంగనే చెప్పుకుంటున్నా అదే విధంగా సంజయ్ గాంధీ నగర్ లో కొత్తగా నెలకొల్పిన విద్యాసంస్థ ఆ పేరున్న విద్యాసంస్థ మా విద్యా సంస్థకే మాకే అసలైన పర్మిషన్ మాకే ఉంది ఇక్కడ( ఓ ఓల్డ్ విద్యాసంస్థలు నేమ్ చేంజ్ కొరకు అప్లై చేసుకున్నప్పుడు ఇక్కడే పర్మిషన్ వచ్చిందని గతంలో రికార్డుల ప్రకారం నేమ్ చేంజ్ వచ్చింది అని వీరు కొత్త విద్యా సంస్థలు యజమానియం బహిర్గంగానే చెప్తున్నారు అయితే ఇప్పుడు సప్తగిరి లో ఉన్న విద్యా సంస్థకు వర్జినల్ మా సంస్థకే పర్మిషన్ ఉందని వాళ్ళు అనడం ఇప్పుడు కొత్తగా సంజయ్ గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన విద్యాసంస్థకు మాకే అసలైన పర్మిషన్ అనడం చాలా ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు దీనివల్ల ఇక్కడ ఉన్న పిల్లలు తల్లిదండ్రులు అయోమయానికి గురవుతున్న పరిస్థితి నెలకొన్నది. దీన్ని సంబంధించిన ఎంఈఓ డీఈఓ గఆర్ జె డి గాని అసలు ఎవరికీ నిజమైన కార్పొరేట్ విద్యా సంస్థ పర్మిషన్ ఉందని బహిర్గతం చేయలేక తలలు పట్టుకుని పరిస్థితి నెలకొన్నది ఇలా విద్యాసంస్థ ఆరంభమైన రోజునే ఇంత పెద్ద సమస్య ఈ ప్రాంతంలో నెలకొన్నది అంటే ఆ సంబంధిత అధికారులు మాత్రమే చూసి చూడనట్లుగా వి వ్యవహరిస్తూ విద్యాసంస్థల మధ్య పోటీ తత్వం నెలకొనడంతో వాళ్ళు గొడవ రచ్చకెక్కి కొట్టుకునే మాటల యుద్ధం పచ్చగడ్డి వేస్తే బగ్గుమని పరిస్థితి నెలకొన్నది కనుక ఈ రచ్చను చల్లార్చాలని ఈ ప్రాంతంలోని విద్యాధికారులు చొరవ తీసుకొని ఈ సమస్య పరిష్కారమే దిశగా ఆలోచన చేయాలని విద్యార్థిని విద్యార్థులు కోరుకుంటున్నారు

# సమాచార కమిషనర్ సభ్యులుగా బీసీలకు అవకాశం కల్పించాలి

**టిపిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి విజ్ఞప్తి బీసీ నేత లింగంగౌడ్**



**మిర్యాలగూడ ప్రతినిధి// జూన్ 13: (సామాజిక తెలంగాణ):-** ఇటీవల నియమించిన సమాచార కమిషనర్లలో ఒక్క బీసీకీ కూడా అవకాశం కల్పించలేదని సమాచార కమిషనర్ సభ్యులుగా బీసీలను నియమించి న్యాయం చేయాలని అలాగే బీసీలకు ప్రాధాన్యత గల మంత్రిత్వ శాఖలు కేటాయించాలని న్యూ ఎంఎల్ఏ క్వార్టర్స్ లో టిపిసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రధాన కమిషనర్ మరియు ఐదుగురు కమిషనర్ సభ్యులలో ఒక్క బీసీ కూడా లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. బీసీలకు కీలకమైన ప్రాధాన్యత గల మంత్రిత్వ శాఖలు, బడ్జెట్ ఎక్కువ ఉన్న, పరిపాలన విధమైన శాఖలు ఇవ్వాలని టిపిసిసి మహేష్ గౌడ్ ని కోరగా సానుకూలంగా స్పందించినట్లు లింగంగౌడ్ తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దందా బహిరంగం!

**-పుస్తకాలు, యూనిఫార్మ్, షూస్ పేరిట వేలాది వసూలు**

**-తల్లిదండ్రులపై అకారణ భారం.. విద్యాశాఖ మాత్రం మూగబోయింది!**



**షాద్ నగర్. జూన్ 13:సామాజిక తెలంగాణ** తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న తల్లిదండ్రుల ఆశలపై ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు దోపిడీ దారులను నడుపుతున్న వాస్తవం వెలుగులోకి వచ్చింది. పాఠ్యపుస్తకాలు, నోటుబుక్లు, యూనిఫార్మ్లు, షూస్, టైలు, బెల్టులు వంటి అంశాలపై బలవంతపు కొనుగోళ్లు తప్పనిసరిగా మారాయి. స్కూల్ యాజమాన్యాల 'ఒక్కచోటే కొనాలి' హుకూమ్‌కు తల్లిదండ్రులు వణికిపోతున్నారు.కనీసం ప్రభుత్వ ధరలకు కూడా సరిపోని వసూళ్లతో వందల నుంచి వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంఇఒ కార్యాలయం ద్వారా గుర్తింపు పొందిన పాఠశాలలు రాష్ట్ర బోర్డు పాఠ్యాంశాల పుస్తకాలను మాత్రమే బోధించాలి. కానీ ఈ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి.తల్లిదండ్రుల గోడులు ం అధికారులు మౌనం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్యపుస్తకాల ధరలు ప్రభుత్వంగా రూ. 280 నుంచి 700 మధ్యే ఉంటాయి. అయితే పాఠశాలలు దాని రెట్టింపు ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్నాయి. యూనిఫార్మ్ ఖర్చు కూడా రూ. 1500 దాటుతోంది. పైగా, నోటుబుక్లు, టీషర్టు, బ్యాడ్జీలు వంటి విషయాల్లో కూడా తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారు. మౌలిక వసతులు లేకపోయినా.. ఫీజు వసూళ్లలో మాత్రం పోటీ పడుతూ దోపిడీ కొనసాగుతోంది. కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చౌహాన్ దీనిపై స్పందిస్తూ "ఇది విద్య కాదు.. వాణిజ్యంగా మారింది. పిల్లల భవిష్యత్తు పేరిట స్కూళ్లు వ్యాపార కేంద్రాలుగా మారాయి. దీనిని తక్షణమే అరికట్టాలి" అని పేర్కొన్నారు.విక్రయాలపై ఎస్ఎఫ్ ప్రశ్నిస్తేనే అధికారులు స్పందన సాధారణ తల్లిదండ్రులు ప్రశ్నించలేరు. తమ పిల్లల్ని వేధించరేమో అన్న భయంతో నిశ్శబ్దంగా ఉంటున్నారు. ఎస్ఎఫ్, విద్యార్థి సంఘాలు లేదా రాజకీయ నాయకులు ఆందోళన చేస్తేనే అధికారులు పేరు మీద విచారణలకు వస్తున్నారు. కానీ దీని వెనుక ఉన్న పెద్ద దందా అంతేలా కొనసాగుతూనే ఉంది.తల్లిదండ్రుల విజ్ఞప్తి ం అధికారుల జోక్యం అవసరంఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎంఇఒలు రంగంలోకి దిగాలి. విద్యను వ్యాపారంగా మలుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యతోనే మంచి భవిష్యత్తు ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య



**శంషాబాద్ సామాజిక తెలంగాణ** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సాతంరాయి కాలనీలో శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకటవ తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకటయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని వారికి వివరించారు. నేడి చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని, క్రమశిక్షణ. మంచి బోధన, ఉచితంగా యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు ప్రభుత్వం అందజేస్తుందని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, పోతుగంటి దయానంద్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, దేవి నరసింహ, బచ్చునాయుడు, సరిత,పల్లవి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన నేర న్యాయ చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి సంపూర్ణ అవగాహన ఉండాలి

**వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ జూన్ 13:** డిజిపి కార్యాలయం ఆదేశాల మేరకు, ఆన్లైన్ / ఆఫ్లైన్ పద్ధతిలో రాష్ట్రం లోని పోలీసు శాఖ వారికి తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ వారి చే "భారతీయ న్యాయ సంహితలో కొత్త చేర్పులపై సున్నితత్వం" అనే అంశంపై ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐ పి ఎస్ వికారాబాద్ జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డీటీసీ)లో వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారుల కోసం ఆన్లైన్ లో ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, మరియు భారతీయ సాక్ష్య అధినియం చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. ఈ నూతన చట్టాలు దేశంలో నేర న్యాయ వ్యవస్థలో సమూలమైన మార్పులను తీసుకువస్తాయని, కావున వీటిని సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా, ఈ కొత్త చట్టాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం శిక్షించడం మాత్రమే కాదని, బాధితులకు సత్వర న్యాయం అందించడమేనని ఆయన స్పష్టం చేసారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నేర విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం మరియు పారదర్శకతను పెంచడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, పరిగి డిఎస్పి శ్రీనివాస్ , సిఐ లు,ఎస్ఐ లు , ఇతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక రవాణా అనుమతి

**తహశీల్దార్ రమేష్ బాబు**



**నర్సింహులపేట, జూన్13(సామాజిక తెలంగాణ):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక రవాణా అనుమతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని నర్సింహులపేట తహశీల్దార్ రమేష్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలం మొత్తంలో 419 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో 271 ఇండ్లకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.ఇసుక రవాణా ఖర్చులను లబ్ధిదారులే భరించవలెనని రవాణాకు మాత్రమే అనుమతిని ఇచ్చిందని ఇసుక ఉచితమేనన్నారు.లబ్ధిదారులు మంజూరైన పత్రంతో పంచాయతీ కార్యదర్శి,హౌసింగ్ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్, ఎంపీడీవో సిఫారసు లేకతో తహశీల్దార్ కార్యాలయంలో ట్రాక్టర్ నెంబర్లను సమర్పించినచో కూపన్ జారీచేస్తామని అన్నారు.ప్రభుత్వ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ కుటుంబం

**-పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారి ఆశీస్సులు పొందిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్**

**-రాజకీయంగా మరింత ఎదగాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే**





**తిరుపతి, జూన్ 13 (సామాజిక తెలంగాణ):** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య దర్శనాన్ని శుక్రవారం నాడు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగాని శ్రీకాంత్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి పొందారు.పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం శ్రీకాంత్ గౌడ్‌కు ప్రత్యేక ఆనందాన్నిచ్చింది. దర్శనానంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ "శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో శ్రీకాంత్ గౌడ్ రాజకీయ జీవితంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నా" అని పేర్కొన్నారు.శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ "పవిత్రమైన ఈ రోజు స్వామివారి దర్శనం చేయడం జీవితంలో మరిచిపోలేని క్షణం. ఇది ఒక గొప్ప అనుభూతి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఎం. బోజి రెడ్డి, అనేగాని శ్రీధర్ గౌడ్, చంద్రన్ గుట్ట శ్రీనివాస్, ఎం. ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడేది సిపిఐ ఎర్రజెండానే






**-సిపిఐ జిల్లా 4 వ మహాసభల**

**-ఆహ్వాన సంఘం సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి...**

**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)** దేశ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ ఒక్కటేనని, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్ లో సిపిఐ 4వ జిల్లా మహాసభల జయప్రదం కొసం అహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది.మహాసభ ఈ నెల 27న జరగనున్నది.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వెంకటరెడ్డి మాట్లాడుతూ సిపిఐ ప్రజలకోసం అలుపెరుగని ,రాజీలేని పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసిన ఘన చరిత్రగల ఏకైక పార్టీ సిపిఐ ఒక్కటేనని అన్నారు.దేశంలో బిజెపి పాలన మతోన్మాదం పెచ్చరిల్లిపోతుందని, ఆపరేషన్ కగార్ పేరుతో అడవులను జల్లేడపడుతూ, ఆదివాసీలను చిత్ర హింసలు పెడుతూ,రాజ్యాంగ బద్ధంగా ప్రజలకు అందాల్సిన ఫలాలు అందడంలేని, విద్యా,వైద్యం, అడవుల్లో ఉండే ఖనిజ సంపద,దున్నే వానికే భూమి ఇవ్వాలని దేశంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న మావోయిస్టులను భారత సైన్యంతో మన దేశ పౌరులను అతికిరాతకంగా చంపడమేమిటని చాడ వెంకటరెడ్డి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిషాలను ప్రశ్నించారు.ఆపరేషన్ కగార్ వెంటనే ఆపివేయాలని లేకుంటే ప్రజలతో దేశ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతదని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం సిపిఐ జిల్లా మహాసభల అహ్వాన సంఘం అధ్యక్షులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,అహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శిగా హుస్నాబాద్ మండలం కార్యదర్శి గడిపె మల్లేశ్, ఉపాధ్యక్షులుగా జాగీర్ సత్య నారాయణ,పోతిరెడ్డి వెంకటరెడ్డి, కిష్టపురం లక్ష్మణ్,కనుకుట్ల శంకర్,యెడల వనేష్, అందె అశోక్,బట్టు దయానంద్ రెడ్డి, కోశాధికారిగా ఎగ్గోజు సుదర్శన్ చారి లతో ఆహ్వాన సంఘం వేయడం జరిగింది.

# అవగాహనతోనే అధిక దిగుబడులు

**కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల శాస్త్రవేత్త మాలతి**



**నర్సింహులపేట,జూన్13(సామాజిక తెలంగాణ):** అవగాహనతోనే అధిక దిగుబడులు సాధించవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల శాస్త్రవేత్త మాలతి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పంటల సాగుపై అవగాహన కల్పించారు.యూరియా అధిక వినియోగంతో ఆమ్ల తత్వం పెరిగి భూమిలోని సూక్ష్మజీవులు నశిస్తాయని,ఎరువులను మోతాదుకు మించి వేయవద్దని చెప్పారు.పంటల మార్పిడిని పాటించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.వరి వేసే ముందు పచ్చి రొట్టె పంటలు వేయాలని పెసర్లు,బొబ్బర్లు,మినుముల సాగుతో పప్పు దినుసుల అవసరాలు కూడా తీరుతాయని చెప్పారు.వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం,పరిష్కార మార్గాలు తెలుసుకోవాలన్నారు.మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని మరియు రసీదులు జాగ్రత్తగా భద్ర పరుచుకోవాలని ఆదికృత లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక నెంబర్ ను రైతులు తమ పేరు మరియు ఫోన్ నెంబర్ తో అనుసంధానం చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మల్యాల శాస్త్రవేత్తలు క్రాంతి కుమార్,కిషోర్ కుమార్,ఉద్యాన వన అధికారి మానస,వ్యవసాయ విస్తరణ అధికారులు శరత్ చంద్ర,కళ్యాణి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# BJYM మండలశాఖ ఆధ్వర్యంలో పాఠశాల ల సందర్శన





**సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 13 ఎల్లారెడ్డిపేట ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా ////** శుక్రవారం రోజున బీజేవైఎం మండల శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలంలో ని శ్రీ చైతన్య స్కూలు ను సందర్శించడం జరిగింది ప్రైవేట్ పాఠశాలల్లో బుక్స్ అమ్మొద్దని ఆంక్షలు ఉన్నప్పటికీని అధిక ధరలకు వికరిస్తూ విక్రయిస్తూ తల్లిదండ్రుల జేబుల కు తూట్లు పొడుస్తున్నారు శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం బుక్స్ ను ఓ పార్టీ ఆఫీస్ వెనుక సందులో భవనంలో భారీగా డంపు చేసి అధికరేట్లకు అమ్ముతున్నారు ఇట్టి విషయం తెలిసిన బీజేవై నాయకులు సంబంధిత పాఠశాల పై చర్యలు తీసుకోవాలని MEO కు సూచించారు ఒక్కో విద్యార్థిపై సుమారు 5000 రూపాయలకు పైగా వసూలు చేస్తూ దోపిడీ కి పాల్పడుతున్నారని మండల BJYM నాయకులు పేర్కొన్నారు సమాచారం తెలుసుకున్న పోలీసులు పాఠశాల వద్దకు చేరుకొని బీజేవైఎం నాయకులను శాంతింప చేశారు అలాగే BJYM ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి స్కూల్ ని కూడా ఇదే విధంగా సందర్శించడం జరిగుతుంది పేద విద్యార్థుల నుండి అధిక ఫీజు లు వసులుచేస్తుంటే చూస్తూ ఊరుకోము దోపిడీకి పాల్పడుతున్న ప్రతి పాఠశాలను సందర్శించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో BJYM మండల ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, బాలగౌడ్,బోమ్మడి శ్రీకాంత్, కన్నమేని వినయ్ రెడ్డి, శాగ లక్ష్మణ్,దండు నవీన్, ప్రకాష్,యుగేందర్, చందు, తిరుపతి గౌడ్, సాయి,తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,యూనిఫార్ముల పంపిణీ

**కేశంపేటలో అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి**





**కేశంపేట, జూన్ 13 (సామాజిక తెలంగాణ ):** విద్య మాత్రమే సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తి అని, చిన్నారుల్లో చదువుపై ఆసక్తి పెంచేలా చర్యలు తీసుకోవాలనిబంధిగా మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, స్కూల్ యూనిఫార్ములు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో విద్య- కార్యక్రమాలు జరగడంతో చిన్నారుల్లో ఆనందం వెల్లివిరిచింది.ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ "చదువే భవిష్యత్తు. గ్రామీణ విద్యార్థులకు పాఠ్యసామగ్రి, యూనిఫార్ములు అందించడంతో వారు బాగా చదువుకోవడానికి సహాయపడుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎక్కువగా సామాజికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారే. వారికి అవసరమైన వనరులు, ఉత్తేజం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం" అని తెలిపారు.రాజకీయ నాయకులు పదవుల్లో ఉన్నప్పుడే కాదు, పదవి తర్వాత కూడా ప్రజలతో మమేకంగా ఉండాలన్నదే తన ధ్యేయమని ఆమె పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కృషిని గుర్తించి వారి సేవలను అభినందించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏంఈఓ చంద్ర శేఖర్, ఇంచార్జ్ ఎంపిడిఓ కిష్టయ్య, క్లస్టర్ హెడ్‌మాస్టర్ విద్యావతి, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సీతారామ్, అపర్ణ, స్వప్న, లోకేశ్వరి, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, స్థానిక నాయకులు కర్ణాకర్ రెడ్డి, అనసూయ, ఐసీడీఎస్ సూపర్వైజర్ దివ్య సింగ్, గ్రామ కార్యదర్శి విద్యావతి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యాసంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. "మా కోసం ఇంత చేసిన మీకు ధన్యవాదాలు" అంటూ వారు మాజీ జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు.

# పులమద్ది గ్రామ పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం

**-బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు**





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ జూన్ 13 :**
వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం పుల్ మద్ది గ్రామంలో శుక్రవారం నాడు బడిబాట కార్యక్రమం లో భాగంగా పులుమద్ది గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు,యువజన సంఘాల మరియు విద్యాభిమానులు, ఎన్జీవో లతో పులుమద్ది పాఠశాలలో గ్రామ సభ మరియు సామూహిక అక్షరాభ్యాసం, పాఠ్యపుస్తకాల పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రైవేట్ స్కూల్లో చేర్పించి ఆర్థిక నష్టాలు కొని తెచ్చుకోవద్దు అని స్థానిక ప్రాథమిక పాఠశాల లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పించిందని ప్రభుత్వం కల్పించిన వసతులను తల్లిదండ్రులకు పంప్లేట్ రూపంలో అందించడం జరిగిందన్నారు. బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి వికారాబాద్ మండల విద్యాధికారి బాబు సింగ్ మాట్లాడుతూ గ్రామం లో ఉన్న పిల్లలను స్థానిక పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని గ్రామస్తులు సద్వినియోగం చేసుకొని పిల్లలను బాగా చదివించాలని కోరారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు.గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ వినయ్ కుమార్ పాల్గొని అన్ని రంగాల్లో ఉత్తమమైన గ్రామంగా ఉన్న పులుమద్ది విద్యారంగంలో కూడా ముందుండాలని అందుకు మన గ్రామంలో నీ పిల్లలను స్థానిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు.ఉపాధ్యాయులు నమ్మకంతో మంచి నాణ్యమైన విద్యను అందించాలని పాఠశాల పంప్లేట్ నీ పరిశీలించి అందరికీ అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం వీరకాంతం, గ్రామ మాజీసర్పంచ్ మాధవ రెడ్డి, హై స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎన్జీవోస్ సభ్యులు శ్రీనివాస్ వార్డు సభ్యులు ఏ ఏ పీ సి చైర్మన్ లక్ష్మీ, అంగన్వాడీ టీచర్లు కవిత ,రేణుక హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బంజారా జాతి క్షమించదు

**సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు నాయక్..**



**బషీర్ బాగ్, జూన్ 13 (సామాజిక తెలంగాణ) :**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ మంత్రివర్గ విస్తరణలో బంజారా సమాజానికి తీరని అన్యాయం జరిగిందని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని చెప్తున్నా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం బంజారాలకు మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయం ఎందుకు పాటించలేదో బంజారాలకు మంత్రి పదవి రాకుండా అడ్డుపడుతున్నది ఎవరో స్పష్టంగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ అంటేనే బంజారా బంజారా అంటేనే కాంగ్రెస్ ఆ విధంగా కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంజారా సమాజాన్ని గౌరవించకుండా అవమానించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బంజారాలకు జరిగిన అవమానానికి ప్రతిఫలంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మా సత్తా ఏమిటో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చూపిస్తామని సవాల్ విసిరారు. గతంలో పరిపాలించిన ఏ ప్రభుత్వంలోనూ బంజారాలకు ఇంతటి అవమానం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి పదవి ఇవ్వకుండా బంజారాలకు మొండి చూపించిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందని స్పష్టం చేశారు. తెలంగాణలో అధిక జనాభా గలిగిన బంజారాలకు రాజకీయంగా అణిచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను సేవాలాల్ సేన గమనిస్తుందని ఇట్టి విషయంపై ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతామని స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్, ప్రధాన కార్యదర్శి రేఖ్య నాయక్, ఉపాధ్యక్షులు రవి నాయక్, పరశురాం నాయక్, భీమ్ లాల్ నాయక్ పాల్గొన్నారు.

# పత్తి పంట విత్తనోత్పత్తి సాగు సమస్యలపై సమీక్ష సమావేశం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్**






**సామాజిక తెలంగాణ పత్రిక జూన్ 13:**
జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ లోనీ ఐ డి ఓ సి మీటింగ్ హాల్ లో వ్యవసాయ రైతులతో రైతు సంక్షేమ శాఖ సమీక్ష.. జిల్లా కలెక్టర్, తెలంగాణ వ్యవసాయ & రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి, కమిటీ సభ్యుల సమావేశం. శుక్రవారం ఉదయం 9:30 గంటలకు పుటన్‌పల్లి గ్రామంలో సాగు పత్తి విత్తనాల పంటలపై ఉత్పత్తి సంబంధిత క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించి,రైతుల నుంచి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్న చైర్మెన్, జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు. తదనంతరం ఉదయం 11:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విత్తన పత్తి పంటకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి,వాటికి పరిష్కారానికి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా అక్కడి రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన రైతుల కోసం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి

# వైరా ఎమ్మెల్యే చొరవతో బోరు నిర్మాణం

**సహకరించిన రైతు భూక్యా రాందాస్**



**కారేపల్లి సామాజిక తెలంగాణ**
కారేపల్లి మండలం రూప్లాతండా ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో శుక్రవారం బోరు నిర్మాణం చేశారు. ఆలయం వద్ద చేతిపంపు (బోర్) లేకపోవడంతో భక్తులు ఇబ్బంది పడతారని గ్రామస్తులు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ దఅష్టికి తేవటంతో స్పందించిన ఎమ్మెల్యే బోరు నిర్మాణానికి మండల అధికారులను ఆదేశించారు. బోరు నిర్మాణానికి రూప్లాతండాకు చెందిన భూక్యా రాందాస్ అనే రైతు తన తండ్రి భూక్యా చంద్యా జ్ఞాపకార్థం ఆర్థిక సాయం అందించగా అధికారులు బోరుకు సంబంధించిన మెటీరియల్ అందజేశారు. బోరు నిర్మాణానికి సహకరించిన వైరాఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌తో పాటు రైతు బానోత్ రాందాస్ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాందాస్, భూక్యా రాంబాబు, నూనావత్ వస్రాం, భూక్యా బాలు, కుస్సోత్ సక్రు,నూనావత్ చంద్రు, భూక్యా లక్ష్మణ్, గుగులోత్ వీరన్న, భూక్యా వాల్యా, నూనావత్ సంతు, భూక్యా మోహన్, నునావత్ గన్యా తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతానికి కృషి చేయాలి.

**బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ బోసుపల్లి ప్రతాప్.**



**మహేశ్వరం, జూన్ 13, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**
బిజెపి పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ మండల ఇన్చార్జి బోసుపల్లి ప్రతాప్ అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల పరిధిలోని నాగారం గ్రామంలో కుండె వెంకటేష్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు టి. యాదిష్ అధ్యక్షన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలన గురించి వివరించారు. నరేంద్ర మోడీ పాలనలో ప్రధానిగా అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. మేకిన్ ఇండియా, స్వచ్ఛభారత్ కార్యక్రమాలతో దేశాన్ని మరింత ముందుకు తీసుకురావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ అగ్ర దేశం లో జిడిపి ని 11 వ స్థానం నుండి 4 వ స్థానానికి తేవడం జరిగిందని ఆయన అన్నారు. రైతులకు ఎరువులను సబ్సిడీ ద్వారా అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. పేదలకు ఉచిత రేషన్ బియ్యం పథకం తీసుకొచ్చి మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొక్క నరసింహారెడ్డి, పాపయ్య గౌడ్, కడారి జంగయ్య యాదవ్, సుదర్శన్ రెడ్డి, అనంతయ్య గౌడ్, యాదయ్య గౌడ్, మాధవాచారి, కుండె వెంకటేష్, కుమార్, సుదర్శన్ యాదవ్, కాసాని వెంకటేష్ గౌడ్, దేశా నాయక్, మంత్రి ముత్యం, మనోహర్, శ్రీనివాస్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలి.

**వీపీ గౌతమ్ ఐఏఎస్ హౌసింగ్ సెక్రటరీ.**



**మహేశ్వరం, జూన్ 13, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**
గడువులోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని వీపీ గౌతమ్ ఐఏఎస్ హౌసింగ్ సెక్రటరీ అన్నారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిరాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల ను ఆయన పరిశీలించారు. అధికారుల సూచన మేరకు ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణిరెడ్డి , హౌసింగ్ డిఈ బిక్కు నాయక్, ఏఈ వెంకటేశ్వరరావు, ఆర్ వో మేనేజర్ సౌమిక్ కుమార్, ఆర్ ఐ మల్లేష్ వార్డు అధికారులు పాల్గొన్నారు.

# శాతంరాయి లో ఫుట్ పాత్ డబ్బాలను తొలగించిన మున్సిపల్ సిబ్బంది







**శంషాబాద్ సామాజిక తెలంగాణ**
శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో శాతంరాయి కాలనీలో ఫుట్ పాత్ పై అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను మున్సిపల్ సిబ్బంది శుక్రవారం ఉదయం కూల్చివేశారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుకు ఇరువైపుల దుకాణాలు ఏర్పాటు చేసి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు ఆదేశాలతో సిబ్బంది వాటిని కూల్చి వేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ... తమకు కనీస సమాచారం ఇవ్వకుండా కూల్చివేయడమేంటని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు సూచనలు ఇస్తే తామే దుకాణాలను తరలించే వారిమని తెలిపారు. బాధితులకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరేందర్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు చెందిన కొందరు స్థానికులు బతుకు తెరువు కోసం ఫుట్ పాత్ డబ్బాలను ఏర్పాటు చేసుకొని జీవనం గడుపుతున్నారు. మున్సిపల్ అధికారులు పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు తో వచ్చి ఎలాంటి సమాచారం లేకుండా డబ్బాలను తొలగించడం బాధాకరమన్నారు. మున్సిపల్ అధికారులు వారికి మరొక చోట స్థలం చూపించాలని అన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ప్రక్కనే ఉన్న విల్లాస్ లో ఉన్న స్థాయి ఉద్యోగుల మున్సిపల్ అధికారికి ఫిర్యాదు చేయడంతో తొలగించడం జరిగిందని వారు ఆరోపించారు. పెద్దలకు ఒక న్యాయం పేదలకు ఒక న్యాయం అని విమర్శించారు.

# హుస్నాబాద్ మండల సిపిఐ కార్యదర్శిగా

**గడిపె మల్లేశ్ ఏకగ్రీవంగా ఎన్నిక...**



**(సామాజిక తెలంగాణ సిద్దిపేట బ్యూరో... లింగాల బాబు)**
మండలంలో నిరంతరం ప్రజ సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా పనిచేస్తున్న హుస్నాబాద్ కు చెందిన గడిపె మల్లేశ్ ను మండల కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్ సమక్షంలో మండల కార్యదర్శిగా గడిపె మల్లేశ్ ను సహాయ కార్యదర్శిగా పోదిల కుమారస్వామి,గూడ పద్మ, కోశాధికారిగా ఐలేని సంజీవరెడ్డిలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.హుస్నాబాద్ పట్టణ శాఖ కార్యదర్శిగా ఎగ్గోజు సుదర్శన్ చారి,సహాయ కార్యదర్శులుగా జనగాం రాజ్ కుమార్,రోళ్ళ భాగ్యలక్ష్మి కోశాధికారిగా ఐలేని మల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అమీనాపూర్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ



(సామాజిక తెలంగాణ) జూన్ 13.
బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని అమీనాపూర్ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం పంపిణీ చేసినటువంటి ఉచిత పాఠ్య పుస్తకాలను ఈరోజు విద్యార్థులకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాడవేడి రాంగోపాల్. ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు.

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య.




మహేశ్వరం, జూన్ 13, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:
రైతుల సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య అన్నారు. శుక్రవారం పోరండ్ల గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నవత, ఆర్ఐ స్వర్ణకుమారి, నాయకులు పాండు, రాఘవేందర్, పాపయ్య, యాదయ్య, స్వర్ణగంటి రాజు, పంచాయతీ సెక్రెటరీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లాను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



కారేపల్లి సామాజిక తెలంగాణ
కేసీఆర్ ఫామ్ హౌస్‌లో జారి పడి కాలుకు గాయమైన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. హైదరబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఎమ్మెల్సీ తాతా మధుసూధన్‌తో కలిసి బీఆర్ఎస్ నాయకులు బెల్లం వేణుగోపాల్, ముత్యాల వెంకటప్పారావు, ఉన్నం బ్రహ్మయ్యలు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాస్పిటల్ వచ్చారు. కేటీఆర్‌ను ఖమ్మం బీఆర్ఎస్ నాయకులు కలిశారు. ప్రజాసమస్యలపై పోరాడాలని, కాంగ్రెస్ అసమర్ధత పాలనపై ప్రజలకు వివరించాలని నాయకులను కేటీఆర్ ఆదేశించినట్లు నాయకులు తెలిపారు.

## నేడు లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

### కొట్లాడితే ఒక్కరే గెలుస్తారు.రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు

### లోక్ అదాలత్ లో రాజీ ద్వారా కేసుల పరిష్కారం



మహబూబ్నగర్ జూన్ 13: (సామాజిక తెలంగాణ)
జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి.ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బి పాపిరెడ్డి ఇరువురు వివిధ కేసుల్లో ఇరుక్కొని కొట్లాడుకుంటే ఒక్కరే గెలుస్తారని.రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారని ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బి పాపిరెడ్డి అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు ఈనెల 14న శనివారం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమయ్యే కేసులకు పైకోర్టులో అపీల్ ఉండదని పేర్కొన్నారు. పరిష్కరించుకోదగిన కేసులను లోక్ అదాలత్ లో పాల్గొని రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని కోరారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న కేసులకు సంబంధించిన కక్షిదారులు లోక్ అదాలత్ లో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సామ్య తండాలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ





**-ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణ దాతలకు ఘన సన్మానం....**
**-పోతురాజు విగ్రహ దాతగా కళ్యాణ్ నాయక్....**

కారేపల్లి సామాజిక తెలంగాణ....
సామ్య తండా గ్రామం నందు శుక్రవారం ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా ఆలయ చైర్మన్ ధారావత్ కళ్యాణ్, కమిటీ సభ్యులు మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి కి ఘనంగా బోనాలను సమర్పించారు. వార్షికోత్సవ సందర్భంగా ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి అమ్మవార్లకు డప్పు వాయిద్యాలు డీ జె లతో నృత్యాలు చేసి మహిళలు అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. అనంతరం గ్రామస్తుల



ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లి పోతురాజులకు బలిహరణ కార్యక్రమాలను నిర్వహించారు.

**ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణదాతకు ఘన సన్మానం...**
ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణమునకు సామ్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ వెంకట్రాం అరుణ దంపతుల కుమారుడు గుగులోత్ అనిల్ - లక్ష్మీ స్వరూప దంపతులు ఆలయ నిర్మాణం కొరకు లక్ష 16 రూపాయలను దాతగా ప్రకటించగ వారి కుటుంబ సభ్యులను శుక్రవారం ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణమునందు గ్రామస్తుల సమక్షంలో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు కోశాధికారి రాంబాబు , వైస్ చైర్మన్ లావుడియా నాగేష్, గుగులోత్ రాజేష్, వాంకుడోత్ మహేష్ ,లకావత్ బస్సీలాల్, గుగులోత్ కిరణ్ కుమార్, గుగులోత్ సంతోష్ గ్రామ పెద్దలు బానోతు రాందాస్ ,గుగులోతు బిక్కులాల్ ,వాంకుడోత్ బాబా ,పీకల , భూక్య లాలూ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ జూన్ 13:
వికారాబాద్ జిల్లా లోని భూ సమస్యలను సాధ్యమైనంత వరకు రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారు. అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా





జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదురిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ డివిజినల్ అధికారి వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ పదవి కోసం మొక్కు తీర్చిన తమ్ముడు-తిరుమల శ్రీవారిని ఆశ్రయించిన బానోత్ లక్ష్మణ్ నాయక్.

మహబూబాబాద్ జిల్లా జూన్ 13 (సామాజిక తెలంగాణ):
మహబూబాబాద్ జిల్లా కురవి మండలానికి చెందిన సీనియర్ గిరిజన కాంగ్రెస్ నేత బానోత్ లక్ష్మణ్ నాయక్ తిరుమల శ్రీవారి సన్నిధిలో తలనీలాలు సమర్పించారు. తమ్ముడు డాక్టర్ రామచంద్రనాయక్‌కు డిప్యూటీ స్పీకర్ పదవి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, గతంలో చేసుకున్న మొక్కును తీర్చిన ఆయన, "ఇది మా కుటుంబానికి గౌరవం, గిరిజన సమాజానికి మైలురాయి," అని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే తమ తమ్ముడు పదవిలోకి వచ్చిన వెంటనే ప్రజలతో మమేకమవుతున్నాడని, మరిన్ని పదవులు రావాల్సిందేనని లక్ష్మణ్ నాయక్ విశ్వాసం వ్యక్తం చేశారు. "ఇదే ఆరంభం - రాబోయే ఆరు నెలల్లో మంత్రిపదవిని కూడా ఆశిస్తూ తిరుమల స్వామివారి ఆశీస్సులు తీసుకున్నాం," అన్నారు.

**-గిరిజనుల గుండెల్లో వెలిగే దీపం-రామచంద్రుని కోసం మొక్కు చెల్లించిన లక్ష్మణ్ నాయక్.**
తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్ర నాయక్ ఎంపికవడం పట్ల, ఆయన సోదరుడు బానోత్ లక్ష్మణ్ నాయక్ తిరుమలలో తలనీలాలు సమర్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో 10 సంవత్సరాల పాటు మహబూబాబాద్ ప్రాంతాన్ని నిర్లక్షించింది అని విమర్శిస్తూ, "ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయాన్ని నయం చేస్తోంది. మా తమ్ముడికి వచ్చిన పదవి ప్రజాస్వామ్య విజయానికి చిహ్నం" అని వ్యాఖ్యానించారు. వెంకటేశ్వరుడిని కోరిన లక్ష్మణ్ నాయక్, "ఇప్పుడే మొదలైంది -మా గ్రామం నుంచే ఒక మంత్రి ఎదుగుతాడన్న ఆశ నిజమవుతుంది. మేం ఆ మొక్కు చేసాం, నేడు



తీర్చుకున్నాం," అన్నారు.

**-తిరుపతిలో తల వంచిన నాయకుడు - గిరిజనుల గర్వకారణమైన రామచంద్రుడికి మొక్కు తీర్చిన తమ్ముడు.**
తిరుమల వెంకటేశ్వరుని సన్నిధిలో పంచాంగ సేవలతో, తీర్థప్రసాదాల స్వీకరణతో జరిగిన ఈ కార్యక్రమంలో, బానోత్ లక్ష్మణ్ నాయక్ తమ్ముడికి వచ్చిన పదవి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. "మా నియోజకవర్గం గిరిజనుల కష్టాలను భరించింది. రామచంద్ర నాయక్ గెలుపు ఈ సమాజానికి న్యాయం చేయడానికి పునాది," అని వ్యాఖ్యానించారు.
గతంలో తలపెట్టిన మొక్కును తీర్చుకుంటూ-లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ-"రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ గిరిజనులకు పదవులు ఇవ్వడం ప్రారంభించింది. రేపు ఇది ఉద్యమంగా మారుతుంది," అన్నారు.

**-"ఒక తమ్ముడి విజయాన్ని దేవుని ముందే నిలిపాం"-తిరుమలలో ఎమోషనల్‌గా మాట్లాడిన బానోత్ లక్ష్మణ్ నాయక్**
తమ్ముడికి వచ్చిన గౌరవ పదవిని దేవుడికి అంకితం చేయాలనే మనసుతో తిరుపతి చేరుకున్న బానోత్ లక్ష్మణ్ నాయక్ భావోద్వేగంగా స్పందించారు. "రామచంద్ర నాయక్ గెలుపు అనేది వ్యక్తిగత విజయం కాదు - అది మహబూబాబాద్ జిల్లాలో వందలాది గిరిజన కుటుంబాల గౌరవం," అని పేర్కొన్నారు. వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు తీసుకుని, తన తమ్ముడికి మంత్రి పదవిని కూడా తీసుకొచ్చే వరకు



పోరాటం కొనసాగుతుందని సంకల్పం ప్రకటించారు. "ఇది గెలుపు మొదటి అంకం -మహబూబాబాద్ జిల్లాలో అభివృద్ధికి ఇది బీజం," అన్నారు.

**-"హైదరాబాద్ అభివృద్ధిలా మా ప్రాంతం అభివృద్ధి కావాలి"-లక్ష్మణ్ నాయక్ ఆకాంక్ష**
"హైదరాబాద్ ఎలా అభివృద్ధి చెందిందో అంతకంటే మెరుగ్గా మహబూబాబాద్ జిల్లాను తీర్చిదిద్దుతాం" అని తిరుమలలో శ్రీ వెంకటేశ్వరునికి మొక్కు తీర్చిన బానోత్ లక్ష్మణ్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. డిప్యూటీ స్పీకర్ పదవి రావడం పట్ల గిరిజనుల గర్వానికి అవతారంగా నిలిచిన రామచంద్ర నాయక్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, "ఇది మా సమాజానికి చరిత్రాత్మక శుభసూచకంకాదు %-% శాశ్వత మార్పుకు సంకేతం" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక కార్యకర్తలు కూడా హాజరయ్యారు. లక్ష్మణ్ నాయక్ తన రాజకీయ జీవితం కూడా గిరిజనుల అభివృద్ధికి అంకితమవుతుందని ప్రకటించారు.

సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక
జూన్ 14,శనివారం 2025

# పైపుల ధ్వంసంతో రైతు ఉపేందర్ బేళ్లం దారితీసే మార్గాన్ని జెసిబీతో తొలగించిన స్థానిక గుంపు.





**మహబూబాబాద్ జిల్లా కురవి జూన్ 13 (సామాజిక తెలంగాణ):**
మహబూబాబాద్ జిల్లా, సీరోలు మండలంలోని కొత్తూరు (సి) గ్రామంలో రైతు వీరిశెట్టి ఉపేందర్‌కి చెందిన వ్యవసాయ భూమికి వెళ్లే మార్గాన్ని గుర్తుతెలియని వ్యక్తులు జెసిబీ సహాయంతో తవ్వించడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. పైపులైన్‌ను పూర్తిగా పగలగొట్టడంతో సాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దాదాపు 5 ఎకరాల భూమిలో పెరిగిన పంట మట్టిలో కలిసే పరిస్థితి ఏర్పడింది. రైతు ఉపేందర్ విలేకరులతో మాట్లాడుతూ, "ఇది పక్కా కుట్ర. నన్ను భూమికి వెళ్లనివ్వకుండా మార్గం నష్టపరిచారు. మేము వేసిన పైపులు, వ్యవసాయ అవసరాల కోసం మోటార్ కుళాయి లైన్‌ను కూడా ధ్వంసం చేశారు. ఇవన్నీ చూస్తూ ఊరుకోలేను. చట్టాన్ని నమ్మి పోలీసులకు ఫిర్యాదు చేశాను. కానీ పట్టించుకునే వారే లేరు," అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

**-సీరోల్ పోలీసుల నిర్లక్ష్యంపై ఆరోపణలు -ఎంఆర్వో నివేదిక ఉండగా చర్యలు లేకపోవడం దారుణం.**



రైతు ఉపేందర్ ఫిర్యాదు తర్వాత కూడా సీరోల్ ఎస్సై చర్యలు తీసుకోకపోవడంపై స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతు మాట ప్రకారం, ఈ వ్యవహారంపై సీరోల్ మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో) అధికారికంగా నివేదిక ఇచ్చినా, పోలీసులు కేసు నమోదు చేయకపోవడం చాలా దురదృష్టకరమని విమర్శించారు. "న్యాయం కోసం నేను అధికారుల చుట్టూ తిరుగుతున్నా, ఎవ్వరూ స్పందించడం లేదు. నన్ను పరాయివాడిలా చూస్తున్నారు. పోలీసులు సైతం న్యాయంగా ఉండకపోతే రైతన్నల పరిస్థితి ఏమైపోతుంది?" అంటూ ఉపేందర్ ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు చేసిన పంచనాపై కూడా ఎటువంటి అభ్యంతరాలు లేకపోయినా, పోలీసులు విచారణ జరిపేందుకు ముందుకు రావడం లేదు.

**-జిల్లా డీఎస్పీ దృష్టికి మళ్లిన రైతు కేసు -న్యాయం కోసం బాధితుడి విజ్ఞప్తి.**

తమపై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న రైతు ఉపేందర్ తాజాగా మహబూబాబాద్ జిల్లా డీఎస్పీని ఆశ్రయించారు. "చెప్పితే వినే పరిస్థితి లేదు. వ్యవసాయ భూమిని తవ్వేస్తే ఎలా బతకాలి? పైపులు పగలగొట్టినా, దారులు తొలగించినా పోలీసులు చూస్తూ వున్నారు. ఇప్పుడు చివరి ఆశ-జిల్లా డీఎస్పీ," అంటూ విలపించారు. రైతు కుటుంబం జీవనోపాధి ఆ భూమిపైనే ఆధారపడి ఉంది. పైపులు ధ్వంసమైన కారణంగా సాగునీటి లభ్యత లేకపోవడంతో పంట పూర్తిగా ఎండిపోనుందని, కనీసం తాగునీటి సౌకర్యం కూడా లేకుండా పోయిందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా డీఎస్పీ సమగ్ర విచారణ చేపట్టి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## మరణించిన బానోత్ మంగ్య రైతు కుటుంబానికి 50 వేల ఆర్థిక సహాయం అందించిన పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో (మట్ల కిషోర్ ) సామాజిక తెలంగాణ బయ్యారం న్యూస్ జూన్ 13**
మహబూబాబాద్ జిల్లాబయ్యారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యులై ఉండి అనారోగ్యంతో మరణించిన రైతు బానోత్ మంగ్య కుటుంబ సభ్యులకు ఈరోజు సంఘ అధ్యక్షులు గౌరవ శ్రీ మూల మధుకర్ రెడ్డి గారు 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే సంఘ ముఖ్య ఉద్దేశమని, రైతుల అభివృద్ధి ద్వేయంగా సహకార సంఘాలు పనిచేస్తాయని అన్నారు. అలాగే 59 సంవత్సరాలు లోబడి ఉన్న రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉండి రుణాల పొందిన రైతులు ఎవరైనా అనుకోకుండా ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో మృతి చెందితే వారికి డిసిసిబి ఖమ్మం వారి సౌజన్యంతో సంరక్షణ సంక్షేమ నిధి (గ్రూప్ ఇన్సూరెన్స్) ద్వారా మరణించిన కుటుంబానికి భరోసాగా 50 వేల రూపాయలు అందిస్తామని అందులో భాగమే బంజార తండా గ్రామానికి చెందిన బానోతు మంగ్య మరణించగా వారి కొడుకు భానోత్ వెంకటేష్ కు ఇన్సూరెన్స్ 50 వేల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి,నాయకులు నాగరాజు, సంఘ సిబ్బంది అనూష, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్లో జాయిన్ చేసిన తన కుమార్తెను గవర్నమెంట్ టీచర్





**సామాజిక తెలంగాణ జూన్ 13 కోమట్ల గూడెం**
ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం కోమట్ల గూడెం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోమట్ల గూడెం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి శారద మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 21 ఫీట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సంతోష్ కుమార్ వారి యొక్క కూతురు బి అంకిత ఆరవ తరగతి నీ కోమట్ల గూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు అడ్మిషన్ ఇవ్వడం జరిగింది ప్రభుత్వ బడిలోనే బోధన మంచిగా జరుగుతుందని ప్రైవేట్ బడులకంటే ప్రభుత్వ వడిలే నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని అందుకే తమ పిల్లల్ని ప్రభుత్వ బడులలో జాయిన్ చేస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు 21 ఫీట్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సంతోష్ కుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బ్లడ్ డొనేట్ చేయండి లైఫ్ సేవ్ అవుతుంది

**నేడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం**

**డాక్టర్ టి సురేందర్ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు**




**హైదరాబాద్, జూన్ 13, సామాజిక తెలంగాణ:**
జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అవకాశం ఉన్న వారు రక్తదానం చేయండి మీరు రక్తదానం చేయడం వల్ల ప్రమాదాలలో గాయపడి అధిక రక్త స్రావంతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితిలో ఉన్నవారిని కాపాడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో ఆపరేషన్ అయ్యే వారికి ఉపయోగపడి వారి ప్రాణాన్ని కాపాడుతుంది. యుద్ధం వచ్చినప్పుడు సైనికులు గాయాల పాలైనప్పుడు వారిని ప్రాణాపాయ స్థితి నుండి రక్షించేందుకు కూడా రక్తం ఎంతో ఉపయోగపడుతుంది. మరీ ముఖ్యంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణం కాపాడుతుంది తలసేమియా పిల్లలకు ప్రతి 15 రోజుల నుండి 20 రోజుల వ్యవధిలో తప్పకుండా రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. ఇలాంటి వారికి రక్తదాతల యొక్క అవసరం ఎంతో ఉంటుంది. దానాల లో కెల్లా ఆకలితో ఉన్నవారికి పెట్టే పట్టేడు అన్నదానం గొప్పది అదేవిధంగా రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మను ప్రసాదించే రక్తదానం మహా పుణ్య కార్యం గొప్ప దానం అనిపించుకుంటుంది కావున ఆరోగ్యం గా రక్తం ఇవ్వగల స్థితిలో ఉన్న ఎవరైనా రక్తము ఇచ్చి రక్తదాతలు గా మారవచ్చు. కావున అలాంటి రక్తదాతల అందరికీ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వదేశీ భూషణ్, విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ కరోనా వారియర్ అవార్డ్స్ గ్రహీత డాక్టర్ టి సురేందర్ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన దేప దంపతులు.

**మహేశ్వరం, జూన్ 13, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**




శ్రీ శృంగేరి శారదా పీఠం శంకర మఠంలో టి పిసిసి సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్ కె పురం డివిజన్ అలకాపురి కాలనీ శ్రీ శృంగేరి శారదా పీఠం వార్షికోత్సవం సందర్భంగా జరిగిన హోమంలో దేప దంపతులు సురేఖా భాస్కర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ కె పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖా భాస్కర్ రెడ్డి, తెలంగాణ యువజన కాంగ్రెస్ నేత చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ,ధర్మాధికారి శ్రీనివాస్ శర్మ, సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# యోగ డే సంబరాలను విజయవంతం చేయండి



**సూర్యాపేట ప్రతినిధి: జూన్ 13, (సామాజిక తెలంగాణ)**
ఈనెల 21న అంతర్జాతీయ యోగా డే సందర్భంగా యోగ డే సంబరాలను విజయవంతం చేయుటకు ఈనెల 15న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడపాపిరెడ్డి తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో సాధకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2015 జూన్ 21న దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిని ఒప్పించి అంతర్జాతీయ యోగ డే ప్రకటించి నేటికీ 10 సంవత్సరములు పూర్తయి 11వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు వన్ ఎర్త్ .. వన్ హెల్త్ స్లోగన్ తో యోగ డే సంబరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 15న బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఉదయం ఐదు గంటల నుండి 8 గంటల వరకు జరిగే సన్నాహక యోగ సంబరాలలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు వి లింగయ్య, గోరంట్ల శ్రీనివాస్, మల్లారెడ్డి, కళ్యాణి, జ్యోతి, సుధాకర్ సుదర్శన్ రెడ్డి, మమత, మంజుల, సుజాత, రజిత, సరిత, వెంకట్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, మురళీకృష్ణ ,చంద్రశేఖర్, ఓ లింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## CMRF చెక్ పంపిణి చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ



**శాలిగౌరారం జూన్ 13 ( సామాజిక తెలంగాణ )**
శుక్రవారం శాలిగౌరారం మండలంలోని రామగిరి గ్రామానికి చెందిన నిమ్మల మల్లయ్య s/o యాదయ్య కు పెరాలసిస్ రావడంతో వైద్యం చేయించుకున్నారు దాని నిమిత్తం రావలసిన సి ఎం ఆర్ ఎఫ్ 60000/ చెక్కును రామగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ల శ్రీనివాస్ గ్రామ ప్రధాన కార్యదర్శి లోడంగి సైదులు లొడంగి మహేష్ నిమ్మల వీరస్వామి చిరబోయిన పరమేష్ యాదయ్య నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



**మాడుగులపల్లి/ నల్గొండ/ జూన్ 13:(సామాజిక తెలంగాణ):-**
మాడుగుల పల్లి మండలం లొని చర్లగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించనైనది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల్ని ప్రైవేటు పాఠశాల దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మమత, ఎస్ఎంసి మాజీ చైర్మన్ మారయ్య, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ ప్రతినిధి// జూన్ 13:(సామాజిక తెలంగాణ):-**
మిర్యాలగూడ పట్టణంలో అతి తక్కువ ఫీజుతో రెడ్డి కాలనీలొ వి కే కోగంటి వారి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్ ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యను బోధించాలని, విద్యార్థులను క్రమశిక్షణతో మెదిలే విధంగా వారిని తయారు చేయాలని వారు మంచి బాటలో నడిపించాల్సిన బాధ్యత టీచర్లపైనే ఉందని వారన్నారు. స్కూల్ కరస్పాండెంట్ వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు బెస్ట్ ఫ్యాకల్టీ టీచర్లతో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి , రెడ్డి కాలనీ మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రవీందర్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు శ్రీపతి శ్రీనివాస్, మారుతి అమరేందర్ రెడ్డి , బచ్చ హరినాథ్, హెచ్ఎం వెంకట్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ
జూన్ 14,శనివారం 2025

## అహ్మదాబాద్ మృతులకు శాంతి చేకూరాలి.

**పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్ నేత.**

**మహేశ్వరం, జూన్ 13, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు శాంతి చేకూరాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్ నేత అన్నారు. ఈ ప్రమాద దృశ్యాలు మనసును కలచి వేస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ హృదయ విచారక ఘటన మాటల కందని విషాదమని అన్నారు. ఈ ఘటనపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు. ప్రపంచానికి సేవ చేసే మెడికోలు మృతి చెందడం దేశానికి ఎంతో బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆయన వేడుకున్నారు.

## సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా పి.ప్రావిణ్య ఐఏఎస్.



**సామాజిక తెలంగాణ న్యూస్ సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా పి.ప్రావిణ్య ఐఏఎస్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం సాయంత్రం సంగారెడ్డిలోని ఐబీ గెస్ట్ హౌస్ కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్యకు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీఓ రవీందర్ రెడ్డిలు మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ గా పి.ప్రావిణ్య బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారైన పి.ప్రావిణ్య గతంలో హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసం.



**మహేశ్వరం, జూన్ 13, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ కస్నా నాయక్ పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కస్నా నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, యాదగిరి, శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కొత్తగా రాష్ట్ర మంత్రివర్గంలోకి చేరిన మంత్రులు





**మక్తల్: జూన్ 13: సామాజిక తెలంగాణ న్యూస్:** రాష్ట్ర మంత్రివర్గంలోకి కొత్తగా చేరిన మంత్రులు, మాదిగ సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్త మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రి గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా ఉన్నారు.మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించిన నేపథ్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారితో పాటు పలువురు ఆ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# దక్షిణ భారతంపై ఉత్తరాది పాలకుల వివక్ష

**-జస్టిస్ బి.చంద్రకుమార్**




**బషీర్ బాగ్, జూన్ 13 (సామాజిక తెలంగాణ) :** దక్షిణ భారతంపైన ఉత్తరాది పాలకులు తీవ్ర వివక్షత చూపుతున్నారని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. గ్రామ సర్పంచ్ నుంచి ఎంపీ స్థాయి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎదిగితే ఈ వివక్షతను సమర్థవంతంగా తిప్పి కొట్టొచ్చు అన్నారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సుప్రీంకోర్టు న్యాయవాది, జస్టిస్ ఫర్ సౌత్ ఇండియా మూమెంట్ వ్యవస్థాపకులు డాక్టర్ కరణం రాజేష్ కుమార్ అధ్యక్షతన దక్షిణాది రాష్ట్రాల సమ్మేళనం నిర్వహించారు. ఐదు రాష్ట్రాలకు చెందిన పలుపార్టీల నేతలు ఈ సమ్మేళనానికి విచ్చేశారు. జస్టిస్ బి.చంద్రకుమార్ మాట్లాడుతూ త్వరలో చేపట్టనున్న పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజనలో జనాభా ప్రాతిపదికన అయితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. సమన్వయంతో పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన జరగాలని, ఇందుకోసం దక్షిణాది రాష్ట్రాల ప్రజలు కేంద్రంపై తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దక్షిణ భారత పొలిటికల్ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ దేశ రెండవ రాజధానిగా హైదరాబాద్ ను ప్రకటించి సుప్రీంకోర్టు రీజనల్ బెంచ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సెక్యులర్ పార్టీలు కావన్నారు. ఆర్ఎస్ఎస్ కు గురువు జర్మని నియంత హిట్లర్ అని ఎద్దేవా చేశారు. త్వరలో దక్షిణాది పొలిటికల్ పార్టీని ఏర్పాటు చేస్తున్నామని సౌత్ ఇండియా నేత దేశ ప్రధాని కాబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీసీ పొలికల్ జేఏసీ కో-ఆర్డినేషన్ కమిటి చైర్మన్ సుదాగాని హరిశంకర్ గౌడ్, ఆమ్‌ఆద్మీపార్టీ డాక్టర్ సెల్ కన్వీనర్ లక్ష్యానాయుడు, ఆరిజెపి అధ్యక్షుడు ఆస్ఆర్ రావు దేశీయ మక్తల్ కచ్చి అధ్యక్షుడు టిఎన్ వెంకటేష్, కేరళకు చెందిన ఉన్నిన్, పలు సంఘాల నేతలు పణీంద్రరాజు, నవీన్, శారధ, ఎంఎల్ రాణి, ఎస్ ఎన్ బాషా, నందూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గా అదిమల్ల యల్లయ్య ఎన్నిక



**మిర్యాలగూడ ప్రతినిధి// జూన్ 13:(సామాజిక తెలంగాణ):-** తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నిడమనూరు గ్రామానికి చెందిన ఆదిమల ఎల్లయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని ఉద్యమ కళాకారుల సంఘం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ కళాకారులు రాష్ట్ర నాయకులు నకిరేకంటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రేయనక పగలనకా పాల్గొని అహర్నిశలు కష్టపడి తెలంగాణ ఉద్యమంలో ముందుకు సాగడం జరిగిందని కొంతమంది కళాకారులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు లభించి అనేక మంది అసలైన కళాకారులు ఉద్యోగం రాక నిరాశ ని స్పృహలో ఉన్నారని ఈనాడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యమ కళాకారుల గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్, కందుకూరి సుదర్శన్ కోటేష్, ఎస్ సత్యనారాయణ, వేణు, కే సైదులు,లత, విజయ తదితరులు ఉన్నారు.

## మిర్యాలగూడ లో నూతన టెక్నాలజీతో లోటస్ హాస్పిటల్ ప్రారంభం





**మిర్యాలగూడ ప్రతినిధి// జూన్ 13:(సామాజిక తెలంగాణ):-** మిర్యాలగూడ పట్టణంలో అందుబాటులో నూతన టెక్నాలజీతో వైద్య సేవలను అందించే విధంగా అత్యధిక టెక్నాలజీతో ఆపరేషన్ థియేటర్, సౌకర్యంతో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా నూతనంగా నిర్మించిన లోటస్ హాస్పిటల్ గురువారం ప్రారంభించిన కుందూరు జానారెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో పారిశ్రామికంగా అభివృద్ధి లో ముందంజలో ఉందని కార్మికులు పేద మధ్యతరగతి కుటుంబాల వారు ఎక్కువగా ఉంటారని వారికి అతి తక్కువ ధరలో వైద్య సేవలు అందించాలని హాస్పిటల్కి వచ్చే రోగుల పట్ల డాక్టర్లు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. హాస్పిటల్లో ఎలాంటి ఆటంకాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో హాస్పటల్లో హాస్పిటల్ యాజమాన్యం మరియు డాక్టర్స్ స్టాపు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.



**సామాజిక తెలంగాణ న్యూస్ సంగారెడ్డి:** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ లబ్ధిదారులకు చెక్కును సంగారెడ్డి పట్టణం 34 వార్డు డ్రైవర్స్ కాలనికి చెందిన డి.స్వరూప కంటి శస్త్రచికిత్స కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు దరఖాస్తు చేయగా మంజూరు అయిన చెక్కును లబ్ధిదారురాలు కుమారునికి అందచేసిన సంగారెడ్డి శాసన సభ్యులు చింత ప్రభాకర్ ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, కార్యదర్శి పెరుమాళ్ళ నర్సిములు,నాయకులు జి.వి.శ్రీనివాస్,డి.త్రివిక్రమ్ రావు సామాజిక కార్యకర్తలు శ్రీధర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేశ్వరం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం.






**రఘునాధపాలెం జూన్ 12 సామాజిక తెలంగాణ.** రఘునాధపాలెం మండల పరిధిలోని గణేశ్వరం పాఠశాలలో ఒకటవ తరగతిలో చేరిన 12 మంది విద్యార్థుల చేత అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఎం సుశీల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే విజయ శ్రీ, పాఠశాల ఉపాధ్యాయులు రఫిక్ పాషా, ఎల్ గోపాలరావు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తాం.

**ఎం ఈ ఓ గోపాల్ రావు.**



**సామాజిక తెలంగాణ, మంచిర్యాల జిల్లా, భీమారం మండల ప్రతినిధి.** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని భీమారం మండల విద్యాధికారి ఎంవిఎన్. గోపాల్ రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు కలిపిస్తున్నామని అన్నారు. పిల్లలకు ఉచిత విద్యతో పాటు బుక్స్, యూనిఫామ్స్ అందిస్తామని తెలియజేశారు. విద్యతోపాటు ఉదయము రాగిజావ , పౌష్టికాహార మధ్యాహ్న భోజనం వసతులు కల్పిస్తామని తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఈ సందర్భంగా కోరారు.

Printed published owned by podila Venkata Ramana printed at Kiran printers HN.2-27/p-83/82 published from podila publications HNo.2-27/p-83/82 editor p. Venkataramana rni no APTEL/2011/39851 mobile number no 9133399979/7330899979 email: samajika news 10@gmail.com www. Samajika Telangana daily.in